# బైబిలానుసారమైన నిర్ణయాలను తీసుకొనుట

రెండవ పాఠము

## నిర్ణాయక దృష్టికోణము: దేవుడు మరియు ఆయన వాక్యము

Manuscript

thirdmill
Biblical Education. For the World. For Free.

© 2012 థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్

సర్వహక్కులు ప్రచురణకర్తలవే. ఈ ప్రచురణలోని ఏ భాగమైనను ఏ రూపములోనైనను లేదా ఏ సాధనము ద్వారానైనను ప్రచురణకర్తలైన, థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్, ఐఎన్సి, 316 లైవ్ ఓక్స్ బిఎల్విడి, కాసిల్ బెర్రీ, ఫ్లోరిడా 32707, నుంచి వ్రాతమూలకమైన అనుమతి పొందకుండా పునఃసమీలలో క్లుప్తంగా ఉల్లేఖింపబడుట, వ్యాఖ్యానించుట, లేదా పాండిత్యము సంపాదించు ఉద్దేశం కొరకు మినహాయిస్తే, పునఃర్ముద్రింపబడకూడదు.

మరొక విధంగా సుచింపబడితే తప్ప ఇందులోని లేఖన ఉల్లేఖనములన్నియు తెలుగు OV వెర్షన్ నుండి తీసికొనబడినవి. కాపిరైట్ © ది బైబిల్ సొసైటీ అఫ్ ఇండియా.

## థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్

1997లో స్థాపింపబడిన థర్డ్ మిలీనియం పరిచర్యలు ఒక లాభాపేక్షలేని క్రైస్తవ వ్యవస్థగా లోకమునకు ఉచితముగా బైబిలు సంబంధమైన విద్యను సమకూర్చు నిమిత్తము ప్రతిష్టింపబడింది.

**బైబిలు విద్య. లోకము కొరకు. ఉచితముగా.**

వర్తమాన కాలములో హితమైన, లేఖనానుసారమైన క్రైస్తవ నాయకత్వ శిక్షణ కొరకు ఇతోధికంగా అధికమవుతున్న విశ్వవ్యాప్త అవసరతకు ప్రతిస్పందనగా, మేము తేలికగా ఉపయోగించడానికి వీలైన, దాతల పోషణతో, బహుముఖ ప్రసార మాధ్యమముల ద్వారా ప్రయోగింపబడగల వేదపాఠ అధ్యయన శాల పాఠ్య క్రమమును ఐదు ప్రధాన భాషలలో (ఇంగ్లీష్, స్పానిష్, రష్యన్, మాండరిన్ చైనీస్, మరియు అరబిక్) సిద్ధం చేస్తున్నాము మరియు ఇది అత్యావశ్యకమైయున్నవారికి, ప్రాథమికంగా సంప్రదాయిక విద్యనభ్యసించడానికి అందుబాటులేని, లేదా ఆర్థికంగా భరించలేని క్రైస్తవ నాయకులకు ఉచితంగా పంపిణీ చేస్తున్నాము. పాఠములన్నియు రచింపబడినవి, రూపొందింపబడినవి, మరియు సంస్థలోపలే సిద్ధంచేయబడుతున్నవి, మరియు శైలి మరియు నాణ్యతలో హిస్టరీ ఛానల్©లో ప్రసారమగువాటి వలెనున్నవి. క్రైస్తవ నాయకులకు శిక్షణ నిచ్చుటకు ఈ అసమానమైన, ఖర్చుకు తగిన ఫలితమునిచ్చు పద్ధతి చాలా కార్యసార్థకమైనదై యున్నదని ప్రపంచమందంతటను రుజువయ్యింది. విద్య మరియు సజీవ వ్యంగ్య చిత్రముల ఉపయోగములో ప్రయోజనపడు విశిష్టమైన వీడియో చిత్రముల ఉత్పత్తి విషయంలో మేము టెల్లి అవార్డ్స్ గెలుచుకున్నాము, మరియు మా పాఠ్య క్రమము ప్రస్తుతము 192 కంటే ఎక్కువ దేశాలలో ప్రయోగింపబడుతుంది. థర్డ్ మిలీనియం పరిచర్యల యొక్క సాహిత్యం మొదలగు వస్తువులైన డీవీడీ, ముద్రణ, ఇంటర్నెట్, ఉపగ్రహ దూరదర్శిని ప్రసారములు, మరియు రేడియో మరియు దూరదర్శిని ప్రసారముల రూపంలో వాడబడుతున్నవి.

ఈ పరిచర్యలను గూర్చి మరియు మీరు మాతో కలసి ఎలా పరిచర్య చేయవచ్చునో తెలిసికొనగోరుచున్నట్లయితే, అదనపు సమాచారం కొరకు http://thirdmill.org ను సందర్శించండి.

# విషయ సూచిక

ఉపోద్ఘాతం ........ 1
ప్రామాణికతగా దేవుడు ........ 2
స్వయంగా దేవుడు ........ 3
వ్యక్తిగత గుణము ........ 3
ఉన్నతమైన ప్రామాణికత ........ 5
న్యాయాధిపతిగా దేవుడు ........ 7
అంతర్భావములు ........ 9
ప్రామాణికతగా దేవుని వాక్యము ........ 11
మూడు విభాగములు ........ 12
నిర్ణాయక గుణము ........ 12
సాధారణ ప్రత్యక్షత ........ 13
విశేష ప్రత్యక్షత ........ 17
అస్తిత్వ ప్రత్యక్షత ........ 21
ఐక్యత ........ 27
ముగింపు ........ 28



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

# బైబిలానుసారమైన నిర్ణయాలను తీసుకొనుట

రెండవ పాఠము

నిర్ణాయక దృష్టికోణము: దేవుడు మరియు ఆయన వాక్యము

## ఉపోద్ఘాతం

పిల్లలు వినోదభరితముగా ఉంటారు, ముఖ్యముగా క్రొత్త ఆలోచనలను నేర్చుకొని, వాటిని అనువర్తించవలసి వచ్చినప్పుడు ఎంతో వినోదభరితముగా ఉంటారు. ఒకరోజున నా స్నేహితుని యొక్క నాలుగేళ్ల కుమార్తె రాత్రి భోజనమునకు ముందు అతని యొద్దకు చేతిలో ఒక చాక్లెట్ పట్టుకొనివచ్చి ఇలా అంది, “నాన్న, నేను ఈ చాక్లెట్ తింటాను.” ఇప్పుడు, భోజనానికి ముందు చాక్లెట్ తినడానికి ఆమెకు అనుమతిలేదు, కాబట్టి ఆమె తండ్రి ఇలా జవాబిచ్చాడు, “భోజనానికి ముందు నీకు చాక్లెట్ ఎందుకు?” “నేను చెప్పాను కాబట్టి అలా జరగాలి అంతే” అని ఆమె ఎంతో ధైర్యముతో జవాబిచ్చింది.

ఇప్పుడు, ఆ చిన్న బాలిక తన జవాబులను తన తల్లిదండ్రుల నుండి నేర్చుకొనియుంటుంది. కాబట్టి, “నేను చెప్పాను కాబట్టి జరగాలి” అనే మాటలు వినిన వెంటనే ఆమె తండ్రి ఒప్పుకోవాలని ఆమె స్వాభావికముగానే ఆశించియుంటుంది. అయితే మానవ సంభాషణలోని ఒక ప్రాథమికమైన వాస్తవమును ఆమె అర్థము చేసుకోలేదు. ఆజ్ఞలు మరియు నిర్దేశనముల యొక్క అధికారము వాటిని పలుకు వ్యక్తి యొక్క అధికారము మీద ఆధారపడి ఉంటుంది. ఆ చిన్న బిడ్డ తన తల్లిదండ్రులు ఉపయోగించు అవే మాటలను ఉపయోగించినా, ఆమె తన తల్లిదండ్రుల మాటలను వినవలసియుండినది ఎందుకంటే ఆమె తల్లిదండ్రులు మాట్లాడుతున్నారు, కాని ఆమె తల్లిదండ్రులు మాట వినవలసిన పని లేదు ఎందుకంటే ఆమె మాట్లాడుతుంది.

మనము క్రైస్తవ నీతిశాస్త్రమును అన్వేషించుచుండగా, ఈ ప్రాథమికమైన వాస్తవమును మనము అర్థము చేసుకోవాలి: నైతిక నియమముల యొక్క అధికారము వాటిని ఇచ్చిన వ్యక్తిలో నుండి కలుగుతుంది. లేఖనములోని హెచ్చరికలకు మనము ఎందుకు సమర్పించుకోవాలి? క్రైస్తవ విశ్వాసము యొక్క నైతిక మార్గదర్శకములు మన మీద ఎందుకు అధికారము కలిగియున్నాయి? దీనికి జవాబు ముక్కుసూటిగా ఉన్నది — ఇవి సర్వ అధికారము గల దేవుని యొద్ద నుండి వస్తాయి కాబట్టి ఈ నిర్దేశనములకు అధికారము ఉన్నది. “ఆయన చెప్పాడు కాబట్టి” మనము వాటికి విధేయులమవుతాము.

బైబిలానుసారమైన నిర్ణయాలను తీసుకొనుట అను మన పాఠ్యక్రమములో ఇది రెండవ పాఠము. ఈ పాఠ్యక్రమములలో, మనము నైతికమైన నిర్ణయాలను తీసుకొనుచుండగా మనము అనుసరించాలని బైబిలు బోధించు ప్రక్రియ మీద దృష్టి పెడుతున్నాము. ఈ పాఠమునకు “నిర్ణాయక దృష్టికోణము: దేవుడు మరియు ఆయన వాక్యము” అను శీర్షికనిచ్చాము. మరియు ఈ పాఠములో నీతిశాస్త్రములో అధికారము అను ప్రశ్నను,



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

లేక మరింత సంక్షేపముగా, నీతిశాస్త్రములో దేవుడు మరియు ఆయన వాక్యము యొక్క అధికారమును మనము విశదీకరించుటను ఆరంభిద్దాము.

మునుపటి పాఠంలో, క్రైస్తవులముగా నైతికమైన నిర్ణయాలను తీసుకొనుటకు మనము మూడు మౌలికమైన విషయములను పరిగణలోనికి తీసుకోవాలని చూశాము: సరియైన ప్రామాణికత, సరియైన లక్ష్యము, సరియైన హేతువు. ఈ పరిగణలను క్రైస్తవ నీతిశాస్త్రములో మనము నిర్ణాయక, పరిస్థితుల, మరియు అస్తిత్వ దృష్టికోణములు అని పిలచాము. దేవుని సంతోషపరచి ఆయన ఆశీర్వాదములను పొందుకొనునట్లు చేయు నైతికమైన నిర్ణయాలను తీసుకొనుటకు, ఔచిత్యమైన ప్రామాణికతలు లేక ప్రమాణముల మీద దృష్టిపెట్టుట ద్వారా నిర్ణాయక దృష్టికోణములో నుండి విషయములను చూడాలి. అలాగే, ఒక పరిస్థితి యొక్క వాస్తవములు మరియు ఫలితములను సరియైన రీతిలో సమీక్షిస్తూ పరిస్థితుల దృష్టికోణములో నుండి కూడా మనము విషయములను చూడాలి. మరియు మనము సరియైన ఉద్దేశ్యములను మరియు హేతువులను కలిగియుండునట్లు చూచుకొనుటకు అస్తిత్వ దృష్టికోణములో నుండి కూడా మనము విషయములను చూడాలి. ఈ పాఠములో, దేవుడు మరియు ఆయన వాక్యము యొక్క ప్రామాణికతల మీద దృష్టిపెట్టుట ద్వారా నైతిక నిర్ణయములకు సరియైన ప్రామాణికతలైన నిర్ణాయక దృష్టికోణమును చూద్దాము.

మన పాఠం రెండు ప్రధానమైన భాగములుగా విభాగించబడుతుంది. మొదటిగా, మన ఉన్నతమైన ప్రామాణికతగా స్వయంగా దేవుని చూద్దాము. మరియు రెండవదిగా, దేవుని వాక్యము మన ప్రత్యక్షపరచబడిన నైతిక ప్రమాణము, లేక ప్రామాణికతగా ఎలా పని చేస్తుందో విశదీకరిద్దాము. ముందుగా మన నైతికమైన ప్రమాణముగా స్వయంగా దేవుని మీద మన దృష్టిని పెడదాము.

## ప్రామాణికతగా దేవుడు

ఈ పాఠ్యక్రమము యొక్క మొదటి పాఠములో, స్వయంగా దేవుడు మాత్రమే మన ఉన్నతమైన నైతిక ప్రమాణము అని మనము చూసిన విషయము మీకు జ్ఞాపకముండియుంటుంది. దేవుని గుణముతో ముడిపడినవన్ని "మంచివి" మరియు "సరైనవి," అయితే అలా లేనివి "దుష్టమైనవి" మరియు "చెడ్డవి." దేవుడు సంపూర్ణమైన నైతిక ప్రమాణమైయున్నాడు, ఎందుకంటే ఆయనకు వెలుపల లేక ఆయనకు పైన ఏ ఇతర ప్రామాణికతకు కూడా ఆయన జవాబుదారుడు కాడు. ఆయనకు సంపూర్ణమైన నైతిక అధికారము ఉన్నది. ఏది మంచో మరియు ఏది చెడో నిర్ధారించుటకు, లేక తన నిర్ధారణల ఆధారముగా స్థిరమైన, నిత్యమైన తీర్పులను ఇచ్చు అంతిమ హక్కు దేవునికి తప్ప ఎవ్వరికీ లేదు.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

ఈ ఆలోచనలను మరియు వీటి యొక్క అంతర్భావములను సంపూర్ణముగా అర్థము చేసుకొనుటకు, మన నైతిక ప్రామాణికతగా దేవునిలోని మూడు ప్రాముఖ్యమైన విషయములను మనము దగ్గరగా పరిశీలన చేద్దాము. సంపూర్ణమైన నైతిక నియమము లేక ప్రామాణికతగా స్వయంగా దేవుని జ్ఞానమును మొదట చూద్దాము. రెండవదిగా, ప్రతి వ్యక్తి కట్టుబడియుండవలసిన తీర్పులను ఇచ్చు సంపూర్ణమైన నైతిక న్యాయాధిపతిగా దేవుని చూద్దాము. మరియు మూడవదిగా, మన సొంత నైతిక నిర్ణయముల కొరకు ఈ సత్యముల యొక్క అంతర్భావములను కొన్నింటిని మనము విశదీకరిద్దాము. సంపూర్ణమైన నైతిక ప్రామాణికతగా స్వయంగా దేవుని యొక్క స్వభావమును ముందుగా చూద్దాము.

## స్వయంగా దేవుడు

స్వయంగా దేవుడు సంపూర్ణమైన నైతిక నియమమైయున్నాడు అని ఆలోచిస్తూ మనము అనేక సమస్యలను పరిష్కరించవచ్చు. అయితే మన ఉద్దేశ్యముల కొరకు, రెండు విషయములను చూద్దాము: మొదటిగా, మంచితనము దేవుని యొక్క వ్యక్తిగత గుణమైయున్నది అని మనము చూద్దాము. రెండవదిగా, దేవుని మంచితనము మంచితనమంతటికి అంతిమ ప్రామాణికతగా ఉన్నదను వాస్తవమును మనము చూద్దాము.

### వ్యక్తిగత గుణము

మొదటిగా, మంచితనమును గూర్చి దేవుని యొక్క వ్యక్తిగత గుణముగా మనము మాట్లాడినప్పుడు, సమస్త నైతికతను కొలచుటకు స్వయంగా ఆయనే ప్రామాణికతగా ఉన్నాడని మన ఉద్దేశమైయున్నది. మంచితనము మరియు సరియైనతనమును గూర్చి కొన్నిసార్లు మనము సంక్షేపముగా మాట్లాడినప్పటికీ, మంచి మరియు సరియైన అను పదములను మనము పురుషహీనమైన వస్తువులు మరియు ఆలోచనలకు అనువర్తించునప్పటికీ, ఈ అభిప్రాయములన్నీ ఒక మౌలికమైన దానిలో నుండి వెలికితీయబడతాయి: దేవుని వ్యక్తిత్వము యొక్క మంచితనము. దేవుని గుణమునకు వేరుగా, మంచితనము లేక సరియైనతనము అనునది లేనేలేదు. దేవునికి ప్రతిబింబముగా మాత్రమే నైతిక విలువ ఉనికిలో ఉండగలదు. వాస్తవిక భావనలో, ఆయన కేవలం మంచివాడు మరియు సరియైనవాడు మాత్రమే కాదు; ఆయన స్వయంగా మంచితనము మరియు సరియైనతనము అయ్యున్నాడు.

మన మొదటి పాఠములో మనము చూసినట్లు, వెలుగు అను అలంకారము ద్వారా ఒక విధముగా దేవుని గుణములు సంపూర్ణమైన నైతిక ప్రామాణికత అయ్యున్నవి అను ఆలోచనను లేఖనము ఉదాహరిస్తుంది. 1 యోహాను 1:5-7లో, అపొస్తలుడైన యోహాను ఇలా బోధించాడు:



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

> దేవుడు వెలుగై యున్నాడు; ఆయనయందు చీకటి ఎంతమాత్రమును లేదు. ఆయనతోకూడ సహవాసముగలవారమని చెప్పుకొని చీకటిలో నడిచినయెడల మనమబద్ధమాడుచు సత్యమును జరిగింపకుందుము. అయితే ఆయన వెలుగులోనున్న ప్రకారము మనమును వెలుగులో నడిచినయెడల, మనము అన్యోన్యసహవాసము గలవారమై యుందుము; అప్పుడు ఆయన కుమారుడైన యేసు రక్తము ప్రతి పాపమునుండి మనలను పవిత్రులనుగా చేయును (1 యోహాను 1:5-7).

వెలుగుగా దేవుడు అను అలంకారము ప్రధానముగా నైతిక విశ్లేషణ అయ్యున్నది. చీకటి పాపము మరియు అబద్ధముతో పోల్చబడినది, మరియు వెలుగు సత్యము మరియు పాపము నుండి శుద్ధతతో అనుబంధము కలిగియున్నది. ప్రాముఖ్యముగా, పాపము దేవుని గుణమునకు వెలుపల ఉన్నది అని పాపమును నిర్వచించుట ద్వారా దేవుడు పాపము నుండి సంపూర్ణముగా స్వతంత్రుడైయున్నాడు అని ఈ వాక్యము వివరిస్తుంది. మరొక మాటలో, స్వయంగా దేవుడే మంచితనము మరియు సరియైనతనమునకు ఉన్నతమైన ప్రామాణికతగా ఉన్నాడు అని, కాబట్టి దేవుని గుణమునకు విరుద్ధముగా ఉన్న ప్రతిది పాపము అని ఇది ఊహిస్తుంది.

మార్కు 10:18లో ఇలా చెబుతూ యేసు ఇదే ఆలోచనను వ్యక్తపరచాడు:

> దేవుడొక్కడే గాని మరి ఎవడును సత్పురుషుడు కాడు (మార్కు 10:18).

మంచితనము యొక్క ప్రామాణికతను కేవలం దేవుడు మాత్రమే చేధించగలిగాడు అని చెప్పుట ద్వారా, యేసు అనుబంధిత లేక ఇతరుల నుండి కలుగు మంచితనమును గూర్చి గాక పరిపూర్ణమైన మరియు సంపూర్ణమైన మంచితనమును గూర్చి మాట్లాడుతున్నాను అని సూచించాడు. వాస్తవానికి, బైబిలు ఇతర ప్రజలను కూడా మంచివారు అని పిలుస్తుంది. కాని దేవుని మంచితనము భిన్నమైనది. ఇతర మంచితనములన్నిటికి భిన్నముగా, అది నాణ్యతలో పరిపూర్ణమైనది, పరిమాణములో సంపూర్ణమైనది, మరియు కేవలం త్రిత్వములోని పురుషమూర్తులకు మాత్రమే విశేషమైనది.

దేవుని యొక్క ఉన్నతమైన మంచితనమును గూర్చి లేఖనములో ఇలాంటి కథనములనే మనము చూస్తాము, ఉదాహరణకు కీర్తనలు 5:4లో దావీదు ఇలా ప్రకటించాడు:

> చెడుతనమునకు [దేవుని] యొద్ద చోటులేదు (కీర్తనలు 5:4).

మరియు దానియేలు 4:37లో అన్య దేశపు రాజు అయిన నెబుకద్నెజరు కూడా ఇలా ప్రకటించాడు:

> [ఆయన] కార్యములన్నియు సత్యములును, ఆయన మార్గములు న్యాయములునై యున్న[వి] (దానియేలు 4:37).

ఈ ఆలోచనను వ్యక్తపరచు అత్యంత సూటైన వాక్యభాగము మత్తయి 5:48, అక్కడ యేసు ఇలా సెలవిచ్చాడు:

> మీ పరలోకపు తండ్రి పరిపూర్ణుడు గనుక మీరును పరిపూర్ణులుగా ఉండెదరు (మత్తయి 5:48).

ఈ వాక్యభాగములన్నిటిలో, దేవుడు రెండు విధములుగా సంపూర్ణమైన నైతిక నియమముగా కనుపరచబడుటను మనము చూస్తాము: 1) ప్రభువు ఎలాంటి తప్పిదము లేని పూర్ణతకు శిఖరమైన వ్యక్తిత్వముగా కనుపరచబడినాడు; మరియు 2) లేఖనమును చదువు మనము, దేవుని క్రియలు మరియు గుణము దృష్ట్యా మన సొంత మంచితనమును కొలుచుకొనుటకు ప్రోత్సహించబడితిమి.

ఇవి మరియు ఇతర బైబిలు భాగముల ఆధారముగా, త్రిత్వములోని పురుషమూర్తులైన తండ్రి, కుమారుడు మరియు పరిశుద్ధాత్మ యొక్క ప్రాముఖ్యమైన నిత్య గుణములుగా మంచితనము మరియు సరియైనతనమును గూర్చి ఆలోచించాలి అని మనము ఉద్ఘాటించవచ్చు. మంచితనములో సజీవుడైన దేవుడు తన హృదయములో కలిగియున్న వైఖరులు, విలువలు, హేతువులు, ఆశలు మరియు లక్ష్యములు ఉన్నాయి. కాబట్టి, మంచితనమునకు సరియైన ప్రామాణికతను కనుగొనుటకు, మనము కేవలం సంక్షేపమైన మరియు నైతికమైన నియమములను మాత్రమే నేర్చుకొనుటకు ప్రయత్నించకూడదు. బదులుగా, స్వయంగా దేవుని హృదయమును తెలుసుకొనుటకు మనము ప్రయత్నించాలి.

## ఉన్నతమైన ప్రామాణికత

రెండవదిగా, దేవునిని గూర్చి మనము సంపూర్ణమైన నైతిక నియమముగా మాట్లాడినప్పుడు, దేవుని వ్యక్తిత్వము కంటే ఉన్నతమైన ప్రామాణికత మరొకటి లేదు అని మన అర్థమైయున్నది. సమస్త మంచితనమునకు దేవుని మంచితనము ఉన్నతమైన ప్రామాణికత అయ్యున్నది.

దురదృష్టవశాత్తు, దేవుడు "మంచి"గా మరియు "సరియైనవానిగా" గుర్తించబడుటకు ఆయనను కూడా కొలచే ఒక "మంచి" అను నిర్వచనముగల ఒక కొలత ఉన్నది అని చాలామంది ప్రజలు పొరపడుతుంటారు. ఉదాహరణకు, దేవుడు మానవులకు తీర్పుతీర్చువాడైతే ఆయన మంచివాడు కాడు అని కొందరు ప్రజలు అనుకుంటారు. మంచి దేవుడు ఏనాడు కీడుకు అనుమతి ఇవ్వడు అని ఇతరులు నమ్ముతారు. మరియు ఈ ఊహల ఆధారముగా, బైబిలులోని దేవుని "మంచివాడు" అని వర్ణించుట సాధ్యము కాదు అని వారు పొరపాటుగా నిర్ధారిస్తారు.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

దురదృష్టవశాత్తు, దేవుడు మంచివాడు కాడు అను విషయమును క్రైస్తవులు ఖండించినప్పటికీ, దేవుడు స్వయంగా ఆనుగుణ్యము చూపవలసిన మంచితనము యొక్క ఉన్నతమైన ప్రామాణికత ఒకటి ఉన్నది అని కొందరు విశ్వాసులు తప్పుగా అర్థము చేసుకుంటారు.

ఇప్పుడు, స్వయంగా బైబిలు రచయితలు కూడా కొన్నిసార్లు దేవుని ఆయన సొంత గుణమునకు భిన్నమైన ప్రామాణికత ద్వారా విశ్లేషించారు అని మనము ఒప్పుకోవాలి. చాలా సాధారణంగా, వారు ఆయనను బైబిలుతో పోల్చి కొలచారు. ఉదాహరణకు, 119:65, 68లో కీర్తనకారుడు ఇలా వ్రాశాడు:

> యెహోవా, నీ మాటచొప్పున నీ సేవకునికి నీవు మేలు చేసియున్నావు… నీవు దయాళుడవై మేలుచేయుచున్నావు; నీ కట్టడలను నాకు బోధింపుము (కీర్తనలు 119:65, 68).

65వ వచనములో, దేవుని వాక్యము మంచితనమునకు ప్రామాణికతగా ఉన్నది అని కీర్తనకారుడు గుర్తించాడు మరియు ఈ ప్రామాణికత ద్వారా స్వయంగా దేవుని కార్యములు కూడా "మంచివి"గా ఎంచబడగలవు అని సూచించాడు. మరియు 68వ వచనములో, దేవుడు నిజముగా మంచివాడు అని మరియు ఆయన క్రియలు నిజముగా మంచివి అని అతడు ప్రకటిస్తూ, దేవుడు తన వాక్యమునకు అనుగుణంగా కార్యములు చేశాడు కాబట్టి ఇది సాధ్యమవుతుంది అని తెలిపాడు. చివరిగా, తాను దేవుని మంచితనమునకు కట్టుబడియుండుటకుగాను దేవుని కట్టడలను, అనగా దేవుని ధర్మశాస్త్రమును నేర్చుకోవాలనే ఆశను వ్యక్తపరచుచు కీర్తనకారుడు 68వ వచనమును ముగిస్తాడు. క్లుప్తంగా, ఈ వచనములలో దేవుని నియమముల యొక్క ప్రామాణికత వెలుగులో దేవుని కార్యములను కొలచి, దేవుని కార్యములు మంచివి అని కనుగొన్నాడు.

అయితే ధర్మశాస్త్రము లేక నియమము దేవునికి బాహ్యమైనది కాదు అని లేఖన రచయితలు యెరిగియుండిరి; బదులుగా, అది ఆయన యొక్క స్వయం-వ్యక్తీకరణ అయ్యున్నది. ఉదాహరణకు, తరువాత కీర్తనలు 119:137 మరియు 142లో కీర్తనకారుడు వ్రాసిన మాటలను పరిగణించండి:

> యెహోవా, నీవు నీతిమంతుడవు; నీ న్యాయవిధులు యథార్థములు… నీ నీతి శాశ్వతమైనది నీ ధర్మశాస్త్రము కేవలము సత్యము (కీర్తనలు 119:137, 142).

దేవుని ధర్మశాస్త్రము దేవుని యొద్ద నుండి వస్తుంది కాబట్టి అది సరియైనది మరియు మంచిది, మరియు ఆయన స్వయంగా సరియైనవాడును మంచివాడునైయున్నాడు. ఆయన నీతిమంతుడు కాబట్టి, ఆయన చేయు ప్రతిది మరియు ఆయన వ్యక్తపరచు ప్రతిది — ఆయన ధర్మశాస్త్రముతో సహా — ఆయన మంచితనమును కనుపరుస్తుంది. కాబట్టి, బైబిలు రచయితలు దేవునిని ధర్మశాస్త్రము యొక్క ప్రామాణికతతో

పోల్చినప్పుడు కూడా, ధర్మశాస్త్రము దేవుని గుణమును వ్యక్తపరచు విధానమును ప్రతిబింబించుట వారి ఉద్దేశమైయున్నది.

మానవులు ధర్మశాస్త్రమునకు కట్టుబడియుండవలసిన విధముగా దేవుడు కూడా కట్టుబడియున్నాడు అని బోధించుట లేఖన రచయితల యొక్క ఉద్దేశం ఏనాడు కాదు. అలాగే ధర్మశాస్త్రములో బయలుపరచబడిన ప్రామాణికతలకు దేవుడు విరోధముగా కార్యములు చేయుట కూడా సాధ్యమని వారు నమ్మలేదు. దేవుని వ్యక్తిగత మంచితనము సమస్త నైతిక సమస్యలను విశ్లేషించవలసిన సంపూర్ణమైన ప్రామాణికత అయ్యున్నది అని బైబిలు తరచుగా బోధించింది.

## న్యాయాధిపతిగా దేవుడు

సంపూర్ణమైన నైతిక ప్రామాణికతగా ఉండుటతో పాటుగా, దేవుడు నైతికతకు నిస్సందేహమైన న్యాయాధిపతిగా ఉన్నాడని కూడా మనము చూద్దాము. అనగా, ఒక కార్యము, భావన మరియు ఆలోచన ఆయన నైతిక అవసరతలకు అనుగుణంగా ఉన్నదా లేక విరుద్ధముగా ఉన్నదా నిర్ధారించు అంతిమ అధికారము ఆయన కలిగియున్నాడు. మరియు ఆయన నిర్ధారణలకు అనుగుణంగా కార్యములు చేయు అంతిమ హక్కు మరియు అధికారము ఆయనకు ఉన్నది.

ఇప్పుడు, నైతికమైన తీర్పులను తీర్చుటకు దేవుడు మానవులకు కొంత బాధ్యతను ఇస్తాడు అను మాట వాస్తవమే. ఉదాహరణకు, లేఖనముల ప్రకారం, మంచిని గౌరవించి చెడును శిక్షించు పరిమిత బాధ్యత అర్హమైన మానవ ప్రభుత్వములకు ఇవ్వబడింది. అయితే మన మానవ తీర్పులు దేవుని తీర్పులను ప్రతిబింబించు వరకు మాత్రమే సరియైనవిగాను, అర్హమైనవిగాను ఉంటాయని బైబిలు బోధిస్తుంది. అంత్య దినమందు, స్వయంగా దేవుడు తమ తమ క్రియల చొప్పున ప్రజలందరికీ తీర్పు తీర్చుతాడని, తద్వారా అప్పటి వరకు మానవులు చేసిన తీర్పులన్నిటిని అయితే నిర్ధారిస్తాడు లేక ఖండిస్తాడు అని యేసు స్వయంగా స్పష్టము చేశాడు. ఆ సమయమందు, దుష్ట క్రియలు చేసినవారిని ఆయన శపిస్తాడు, మరియు సత్క్రియలు చేసిన వారిని ఆయన దీవిస్తాడు.

ఈ విషయముపై యేసు యొక్క మాటలను యోహాను 5:27-30 నమోదు చేస్తుంది:

> ఆయన మనుష్య కుమారుడు గనుక తీర్పుతీర్చుటకు (తండ్రి) అధికారము అనుగ్రహించెను... సమాధులలో నున్నవారందరు ఆయన శబ్దము విని మేలు చేసినవారు జీవ పునరుత్థానమునకును కీడు చేసినవారు తీర్పు పునరుత్థానమునకును బయటికి వచ్చెదరు... నన్ను పంపిన వాని చిత్తప్రకారమే చేయగోరుదును గాని నా యిష్ట ప్రకారము చేయగోరను గనుక నా తీర్పు న్యాయమైనది (యోహాను 5:27-30).



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

ఈ జీవితములో మనము తీసుకొను నైతిక నిర్ధారణలతో ప్రమేయం లేకుండా, స్వయంగా దేవుడే విశ్వములోని ఉన్నతమైన న్యాయస్థలమైయున్నాడు. మనము నైతికముగా జీవించామా లేక అనైతికముగా జీవించామా అను అంతిమ నిర్ధారణను ఆయనే చేస్తాడు — మరియు ఆయన తీర్పులకు ఎవరైనా సరే కట్టుబడి ఉండవలసిందే. ఏ ఒక్కరు కూడా దేవుని అధికారమును సవాలు చేయుటకు ఎలాంటి ఆస్కారము ఉండదు. సర్వ అధికారము మరియు సర్వశక్తి ఆయనదే, కాబట్టి ఆయన తీర్పులను తప్పించుకొను మార్గము లేదు. యోబు 40:2-14లో ఈ అంశమును గూర్చి దేవుడు యోబుకు చెప్పిన చివరి మాటలను వినండి:

> ఆక్షేపణలు చేయజూచువాడు సర్వశక్తుడగు దేవునితో వాదింపవచ్చునా?... నీవు నా న్యాయమును బొత్తిగా కొట్టివేసెదవా? నిర్దోషివని నీవు తీర్పు పొందుటకై నామీద అపరాధము మోపుదువా? దేవునికి కలిగియున్న బాహుబలము నీకు కలదా? ఆయన ఉరుము ధ్వనివంటి స్వరముతో నీవు గర్జింపగలవా? ఆడంబర మహాత్మ్యములతో నిన్ను నీవు అలంకరించుకొనుము గౌరవప్రభావములను ధరించుకొనుము... అప్పుడు నీ దక్షిణహస్తమే నిన్ను రక్షింపగలదని నేను నిన్నుగూర్చి ఒప్పుకొనెదను (యోబు 40:2-14).

దేవుడు సంపూర్ణమైన అధికారమును కలిగియున్నాడు కాబట్టి న్యాయము తీర్చుట ఆయన హక్కు అయ్యున్నది. మరియు ఆయనకు నిస్సందేహమైన శక్తి ఉన్నది కాబట్టి ఆయన తీర్పులను ఎవరు తప్పించుకోలేరు. దేవుని సృష్టములు ఆయన అధికారమును మరియు శక్తిని తప్పించుకొనుటకు కోరినప్పటికీ, తప్పించుకోలేవు.

అంతిమ విశ్లేషణలో, కేవలం రెండు ఎంపికలు మాత్రమే ఉంటాయి: అయితే క్రీస్తు ద్వారా కనికరము పొందుతూ మన న్యాయాధిపతిగా ఆయనకు మనలను మనము సమర్పించుకొనుట, లేక ఆయన మీద తిరుగుబాటు చేసి నిత్య శిక్షను అనుభవించుట. ఒకవేళ మనము దేవుని మీద తిరుగుబాటు చేసి ఆయన తీర్పుల మీద అపనమ్మకమును చూపునట్లు శోధింపబడితే, ఆయన నిర్ధారణలు న్యాయమైనవి మరియు సరియైనవి అని వెంటనే మనము గుర్తించాలి. ఆయన చలచిత్తుడుకాదుగాని, ఆయన గుణము యొక్క మార్పుచెందని ప్రామాణికత ఆధారముగా ఆయన ఎల్లప్పుడూ తీర్పు తీర్చుతాడు. యోబు 34:10-12లో ఎలీహు వాదించినట్లు:

> దేవుడు అన్యాయము చేయుట అసంభవము. సర్వశక్తుడు దుష్కార్యము చేయుట అసంభవము. నరుల క్రియలకు తగినట్టుగా ఫలము ఆయన వారికిచ్చును; అందరికి వారి వారి మార్గములనుబట్టి వారికి ఫలమిచ్చును. దేవుడు ఏ మాత్రమును దుష్కార్యము చేయడు సర్వశక్తుడు న్యాయము తప్పడు (యోబు 34:10-12).



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

నైతికతకు నిస్సందేహమైన న్యాయాధిపతిగా, ఆయన తీసుకొను ప్రతి తీర్పులో దేవుడు తన గుణము యొక్క నిస్సందేహమైన నైతిక ప్రామాణికతను అనువర్తిస్తాడు. ఆయన తీర్పులు పరిపూర్ణమైనవి, మరియు తప్పులులేని ఆలోచనను మరియు జ్ఞానమును, తప్పిపోని నిష్పక్షపాతమును, మరియు సాటిలేని నైతికతను కనుపరుస్తాయి.

సంపూర్ణమైన నైతిక ప్రమాణముగా మరియు నైతికతకు నిస్సందేహమైన న్యాయాధిపతిగా దేవునిని గూర్చిన ఈ మౌలిక అవగాహనను మనస్సులో ఉంచుకొని, ఈ విషయములు మన జీవితములకు కలిగించు కొన్ని అంతర్భావములను ఇప్పుడు మనము చూద్దాము.

## అంతర్భావములు

సంపూర్ణమైన నైతిక ప్రామాణికతగా దేవుని గూర్చి మనము మాట్లాడినప్పుడు, ప్రాథమికముగా మనము దేవుని యొక్క స్వయం ఉనికిని సూచించాము. మరియు నైతికతకు నిస్సందేహమైన న్యాయాధిపతిగా దేవుని గూర్చి మనము మాట్లాడినప్పుడు, సృష్టితో ఆయన చేయు సంకర్షణల మీద మనము ప్రధానముగా దృష్టి నిలిపాము. ఇప్పుడు, న్యాయము తీర్చుటకు దేవుని శక్తి మరియు అధికారము ఆయన గుణము యొక్క ప్రామాణికత ఆధారముగా జీవించునట్లు ఆయన సృష్టములను బద్ధులనుగా చేస్తుంది అను వాస్తవమును చూద్దాము.

ఉదాహరణకు, 1 పేతురు 1:15-16లో పేతురు తన పాఠకులకు ఈ విధంగా హెచ్చరించిన విధానమును మీరు జ్ఞాపకము చేసుకోవచ్చు:

> నేను పరిశుద్ధుడనై యున్నాను గనుక మీరును పరిశుద్ధులై యుండుడని వ్రాయబడియున్నది… మిమ్మును పిలిచిన వాడు పరిశుద్ధుడైయున్న ప్రకారము మీరును సమస్త ప్రవర్తనయందు పరిశుద్ధులైయుండుడి (1 పేతురు 1:15-16).

ఈ వాక్యభాగములో, మనము ఇంతకు ముందే చెప్పిన విషయమును, అనగా, మానవ ప్రవర్తన అంతటికి దేవుని గుణము అంతిమ ప్రామాణికతగా ఉన్నది అను విషయమును పేతురు ఉద్ఘాటించాడు. అయితే దేవుడు సమస్త మానవ ప్రవర్తనకు ప్రామాణికతగా ఉన్నాడు కాబట్టి, మానవాళి దేవునికి విధేయత చూపుటకు మరియు ఆయనను అనుకరించుటకు బద్ధులైయున్నారు అని ఉద్ఘాటిస్తూ కూడా అతడు ఈ ఆలోచనను అనువర్తించాడు.

అవును, దేవుని అనుకరించుటను గూర్చి మాట్లాడునప్పుడు, సృష్టి మరియు సృష్టికర్త మధ్య ఉన్న భేదమును ఆదమరచుటను గూర్చి మనము మాట్లాడుట లేదు అని గ్రహించుట చాలా అవసరము. బదులుగా, ఆయన గుణమును ప్రతిబింబించుటకు మనము కలిగియున్న బాధ్యతను గూర్చి మనము

మాట్లాడుచున్నాము. ఉదాహరణకు, దేవుడు పరిశుద్ధుడు గనుక మనము కూడా పరిశుద్ధులైయుండాలని పేతురు వ్రాసినప్పుడు, పరిశుద్ధత అంటే ఏమిటో దేవుని గుణము నిర్ధారిస్తుంది అని, మరియు దేవుడు తన పరిశుద్ధతను అనుసరించి కార్యములను చేస్తాడు కాబట్టి, మనము కూడా ఆయన పరిశుద్ధతకు అనుగుణంగా కార్యములను చేయాలని అతడు ఉద్దేశించాడు.

కొండ మీద ప్రసంగములో కూడా మనము ఇలాంటి ఆలోచననే చూస్తాము. మత్తయి 5:44-48లో, యేసు ఇలా సెలవిచ్చాడు:

> మీరు పరలోకమందున్న మీ తండ్రికి కుమారులై యుండునట్లు మీ శత్రువులను ప్రేమించుడి. మిమ్మును హింసించు వారికొరకు ప్రార్థన చేయుడి. ఆయన చెడ్డవారిమీదను మంచివారిమీదను తన సూర్యుని ఉదయింపజేసి, నీతిమంతులమీదను, అనీతిమంతులమీదను వర్షము కురిపించుచున్నాడు... మీ పరలోకపు తండ్రి పరిపూర్ణుడు గనుక మీరును పరిపూర్ణులుగా ఉండెదరు (మత్తయి 5:44-48).

దేవుని ప్రవర్తన కూడా పరిపూర్ణముగా మంచిది మరియు నైతికమైనది కాబట్టి, అది కూడా కట్టుబడియుండవలసిన నైతిక ప్రామాణికత అయ్యున్నది. కాబట్టి, ఆయన కార్యముల యొక్క ప్రామాణికతకు కట్టుబడియుండుట ద్వారా దేవునికి విధేయత చూపుట ప్రతి వ్యక్తి యొక్క బాధ్యత అయ్యున్నది.

ఇప్పుడు, మనలో చాలామందికి అనువర్తనము చాలా స్పష్టముగా కనిపిస్తుండవచ్చు. ఎందుకంటే, మనలను ఒక నిస్సందేహమైన ప్రామాణికతకు జవాబుదారులుగా ఎంచు నిస్సందేహమైన అధికారము దేవుడు అయితే, ఆ ప్రామాణికతకు విధేయతచూపుటకు మనము బద్ధులమైయున్నాము అని మనము గ్రహించాలి. అయితే వాస్తవానికి, దేవుని సార్వభౌమ అధికారము మరియు నీతి యొక్క ప్రామాణికతకు కట్టుబడియున్న అనేకమంది ప్రజలు దేవుని ఆజ్ఞలను నిర్లక్ష్యము చేసి తమ జీవితముల కొరకు తమ సొంత నియమములను కనుగొంటారు.

దేవునికి మనకు న్యాయముతీర్చు శక్తి ఉన్నప్పటికీ, ఆయనకు ఆ హక్కు లేదు అని కొందరు నమ్ముతారు. ఒక వ్యక్తి దుష్టుడైన మానవ నియంతను వ్యతిరేకించు విధముగానే పరిణామాలను ప్రక్కనబెట్టి దేవుని వ్యతిరేకించుట ఘనమైన మరియు మంచి పని అని కూడా కొందరు నమ్ముతారు.

క్రైస్తవుల మధ్య కూడా మనము ఇట్టి వైఖరిని చూస్తాము. ఉదాహరణకు, యేసు మన పాపముల నిమిత్తము మరణించాడు కాబట్టి, దేవునికి మన విధేయతతో పనిలేదు అని సంఘములో చాలామంది నమ్ముతారు. వారు క్షమాపణను లైసెన్స్ అనుకుంటారు, మరియు మన పాపములన్నీ క్షమించబడినవి కాబట్టి, మనకు నచ్చినట్లు మనము జీవించవచ్చు అని వారు తప్పుగా ఊహించుకుంటారు. అయితే,



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

వాస్తవానికి, విశ్వాసులు కూడా దేవుని గుణము అను ప్రామాణికతకు అనుగుణంగా జీవించాలి. 1 యోహాను 1:7లో యోహాను దీనిని తెలియపరచిన విధానమును వినండి:

> అయితే ఆయన వెలుగులోనున్న ప్రకారము మనమును వెలుగులో నడిచినయెడల . . . ఆయన కుమారుడైన యేసు రక్తము ప్రతి పాపమునుండి మనలను పవిత్రులనుగా చేయును (1 యోహాను 1:7).

మన సంభాషణకు సూటిగా ఔచిత్యముగల కనీసం రెండు బిందువులను యోహాను ఈ వాక్యభాగములో తెలియజేశాడు. మొదటిగా, "ఆయన వెలుగులోనున్న ప్రకారము మనమును వెలుగులో నడవవలెను" అని బోధించుట ద్వారా, విశ్వాసులందరు దేవుని అనుకరించబద్ధులైయున్నారు అని యోహాను సూచించాడు. రెండవదిగా, దేవుని ప్రామాణికతకు విధేయత చూపవలసిన మన బాధ్యత క్రీస్తునందు మన క్షమాపణతో అనుబంధము కలిగినదిగా ఉన్నది అని యోహాను సెలవిచ్చాడు. మనము దేవుని అనుకరించినప్పుడు మాత్రమే క్రీస్తు రక్తము మన పాపముల నుండి మనలను శుద్ధిచేస్తుంది. ప్రభువుగా ఆయనకు విధేయత చూపుటకు కట్టుబడి ఉండకుండా, మనము యేసుని రక్షకునిగా కలిగియుండలేము.

స్వయంగా దేవుడు మాత్రమే నిస్సందేహమైన నైతిక ప్రమాణముగా ఉన్నాడు అను ఆలోచనను దగ్గరగా చూశాము కాబట్టి, ఇప్పుడు నీతిశాస్త్రములోని నిర్ణాయక దృష్టికోణమును గూర్చిన అధ్యయనములోని మన రెండవ ముఖ్యమైన అంశమును చూచు స్థితిలో మనము ఉన్నాము: మనకు బయలుపరచబడిన నైతిక ప్రమాణముగా దేవుని వాక్యము.

## ప్రామాణికతగా దేవుని వాక్యము

స్వయంగా దేవుడే మన నిస్సందేహమైన నైతిక ప్రమాణముగా ఉన్నాడు అని బైబిలు కనుపరచు అనేక మార్గములను మనము చూశాము. అయితే ఆయన వాక్యము ద్వారా దేవుడు తనను తాను మనకు బయలుపరచుకున్నాడు కాబట్టే దేవుడు ఎలా ఉంటాడో మనకు తెలిసింది. ఈ ప్రత్యక్షత లేకుండా, ఆయన గుణము మర్మముగాను తెలియనిదిగాని ఉండేది కాబట్టి, ఆయన మాదిరిని అనుకరించుటకు మనము కలిగియున్న బాధ్యతను సరిగా నెరవేర్చగలిగేవారము కాదు. దైవాధీనముగా, దేవుని ప్రత్యక్షత ఆయన గుణమును గూర్చి మనకు అనేక విషయములను బోధిస్తుంది, మరియు ఆయన ప్రామాణికతను ప్రతిబింబించు జ్ఞానపూరితమైన నైతిక నిర్ధారణలను చేయుటకు మనకు శక్తిని అనుగ్రహిస్తుంది. కాబట్టి,



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

దేవుడు మాత్రమే మన అంతిమ ప్రమాణము అని మనము ఉద్ఘాటించుచునే, మన అభ్యాసిక ప్రమాణముగా మనము ఆయన ప్రత్యక్షత లేక వాక్యము మీద ఆధారపడాలి.

దేవుని వాక్యము మన బయలుపరచబడిన నైతిక ప్రమాణముగా ఎలా ఉన్నదో విశదీకరించుటకు, మనము మూడు విషయములను చూద్దాము: మొదటిగా, మనము ప్రత్యక్షతలోని మూడు విభాగములను చూద్దాము. రెండవదిగా, ప్రత్యక్షతలోని ఈ మూడు విభాగముల యొక్క నిర్ణాయక గుణమును గూర్చి మనము మాట్లాడదాము. మరియు మూడవదిగా, బయలుపరచబడిన ప్రమాణములలోని ఈ మూడు విభాగముల యొక్క ఐక్యతను మనము విశదీకరిద్దాము.

## మూడు విభాగములు

మొదటిగా, క్రైస్తవ నీతిశాస్త్రమును గూర్చి మనము కలిగియున్న అవగాహనలో ముందుకు సాగుటకు, దేవుడు తననుతాను మూడు విధానములలో బయలుపరచుకున్నాడు అను సత్యమును మనము అర్థము చేసుకోవాలి.

సాంప్రదాయికముగా, వేదాంతవేత్తలు దేవుని ప్రత్యక్షతను గూర్చి ప్రధానముగా రెండు విభాగములుగా మాట్లాడారు: *విశేష ప్రత్యక్షత మరియు సాధారణ ప్రత్యక్షత.* విశేష ప్రత్యక్షత విభాగములో, వారు దేవుని యొద్ద నుండి సూటిగా వచ్చిన లేఖనము, ప్రవచనము, కలలు మరియు దర్శనములను ఉంచారు. సాధారణ ప్రత్యక్షత విభాగములో వారు చరిత్ర, విశ్వము, వాతావరణం, మొక్కలు, జంతువులు, మరియు మానవులను ఉంచారు. సులువుగా మాట్లాడితే, సాధారణ ప్రత్యక్షతలో విశేష ప్రత్యక్షతలో లేని ప్రతిది ఉంటుంది.

ఈ సాంప్రదాయిక పద్ధతి కొన్ని విధాలుగా సహాయకరముగా ఉన్నప్పటికీ, ఇది దేవుని ప్రత్యక్షతలోని కొన్ని ప్రాముఖ్యమైన కోణముల నుండి మన ధ్యాసను ప్రక్కకు మళ్లిస్తుంది. కాబట్టి, ఈ పాఠములో మనము *అస్తిత్వ ప్రత్యక్షత,* అనగా వ్యక్తిత్వములలో దేవుని ప్రత్యక్షతను గూర్చి మాట్లాడదాము, ఈ ప్రత్యక్షత చాలాసార్లు సాధారణ ప్రత్యక్షతతో ముడిపెట్టబడుతుంది కాని దీనిని మనము భిన్నముగా చూడవలసిన అవసరత ఉన్నది.

ప్రత్యక్షత యొక్క మూడు విభాగములను మనస్సులో ఉంచుకొని, దేవుని ప్రత్యక్షత అంతా దేవుని గుణమును మనకు బయలుపరచి నైతికమైన నిర్ణయాలను తీసుకొనుటలో మనకు సహాయము చేయగల ప్రమాణములను అందించు స్థితిలో ఉన్న విధానమును మనము చూచు స్థితిలో ఉన్నాము.

## నిర్ణాయక గుణము

సాధారణ ప్రత్యక్షతలో ఉన్న దేవుని వాక్యములోని నిర్ణాయక కోణములను మనము ముందుగా చూద్దాము, రెండవదిగా విశేష ప్రత్యక్షత యొక్క ప్రమాణములను చూద్దాము, మరియు మూడవదిగా

ప్రత్యక్షపరచబడిన ప్రామాణికతగా అస్తిత్వ ప్రత్యక్షతను చూద్దాము. దేవుని సాధారణ ప్రత్యక్షత మనపై అధికారముగా పని చేయు విధానము మీదికి మన దృష్టిని తిప్పుదాము.

## సాధారణ ప్రత్యక్షత

సాధారణ ప్రత్యక్షతను గూర్చి మనము మాట్లాడునప్పుడు, దేవుని గూర్చి మరియు ఆయన మన నుండి ఆశించు నైతిక అర్హతలను గూర్చి సృష్టి మరియు చరిత్ర మనకు తెలియజేయు నిజమైన విషయములను చర్చిస్తాము. అవును, సాధారణ ప్రత్యక్షత మనకు అన్ని విషయములను నేర్పించలేదు. ఉదాహరణకు, యేసు క్రీస్తు ద్వారా రక్షణ మార్గము వంటి కొన్ని విషయములు కేవలం విశేష ప్రత్యక్షత ద్వారా మాత్రమే బోధింపబడగలవు, మరియు దేవుని చిత్తములోని మరికొన్ని విషయములు అస్తిత్వ ప్రత్యక్షత ద్వారా ప్రధానముగా మన యొద్దకు వస్తాయి. అంతేగాక, ఆదాము హవ్వలు పాపములో పడిపోయినప్పుడు, సృజించబడిన లోకము కూడా వారితో కలసి పతనమైనది అని, కాబట్టి ప్రకృతి భ్రష్టమైపోయింది అని బైబిలు ఉద్ఘాటిస్తుంది. ఫలితంగా, సృష్టిని మరియు చరిత్రను వ్యాఖ్యానించుట కష్టమైన పని; అవి ఇక దేవుని స్వభావమును గూర్చిన పూర్ణమైన స్పష్టమైన చిత్రమును మనకు అందించవు. ఏది ఏమైనా, దేవుని గూర్చి నిజమైన విషయములను బోధించుటకు సాధారణ ప్రత్యక్షత ఇప్పటికీ మనతో స్పష్టముగా మాట్లాడుతుంది అని బైబిలు నిశ్చయతనిస్తుంది, ఇది దేవుని గుణము యొక్క పూర్ణమైన ప్రామాణికతను బయలుపరుస్తుంది, తద్వారా దేవుడు బయలుపరచిన ప్రామాణములలో ఒకటిగా పని చేస్తుంది.

క్రైస్తవ నీతిశాస్త్రమునకు అనువర్తించబడు విధముగా సాధారణ ప్రత్యక్షతలోని రెండు ప్రాముఖ్యమైన లక్షణములను గూర్చి మనము మాట్లాడదాము: దాని సంక్లిష్టత, మరియు దాని ప్రాముఖ్యత.

**సంక్లిష్టత.** మొదటిగా, సాధారణ ప్రత్యక్షత సంక్లిష్టమైనది. ప్రతి విధమైన సాధారణ ప్రత్యక్షత ఒకటే అయ్యున్నది అను విధముగా క్రైస్తవులు సాధారణ ప్రత్యక్షతను గూర్చి ఆలోచన చేయుట సహజమే. అయితే, వాస్తవానికి, సాధారణ ప్రత్యక్షత అను విభాగములోనే పలు స్థాయిలలో సాధారణత మరియు విశేషత ఉన్నవి. సాధారణ ప్రత్యక్షతలోని కొన్ని విషయములు ప్రజలందరిలో సాధరణంగా కనిపిస్తాయి, అయితే ఇతర విషయములు కేవలం కొన్ని ప్రజల గుంపులకు మాత్రమే పరిమితమైనవి. కొన్ని విషయములు అర్థములో అస్పష్టమైనవి, ఇతర విషయములు చాలా స్పష్టమైనవిగా ఉంటాయి. కొన్ని విషయములు దేవుని కార్యములు, దైనిక పాలుపంపులను ఏ విధముగాను సూచించకుండా ప్రాకృతిక క్రమమును అనుసరిస్తాయి, అయితే ఇతర విషయములు దేవుని యొక్క ఆశ్చర్యకరమైన పాలుపంపులను స్పష్టముగా కనుపరుస్తాయి.

ఉదాహరణకు, వర్ణమాలకు ఒక వైపున, చాలాసార్లు ఉదాహరణగా పరిగణించబడు సూర్యునిని గూర్చిన సాధారణ ప్రత్యక్షత ఉన్నది అనుకోండి. చరిత్రలో ఇంచుమించు ప్రతి ఒక్కరు సూర్యుని మరియు దాని ప్రభావములను చూశారు. మరియు సూర్యునిలో, వారు దేవుని యొక్క స్వయం-ప్రత్యక్షతను చూశారు. ఇది అత్యంత సామాన్యమైన సాధారణ ప్రత్యక్షత అయ్యున్నది. అయితే సూర్యుని మరియు దాని ప్రభావములను

చూచుట ద్వారా, మానవులందరూ ఒక రకమైన నైతిక స్పందనను ఇచ్చు బాధ్యత కలిగియున్నారు, దీనిని గూర్చి మత్తయి 5:44-45లో యేసు ఇలా వర్ణించాడు:

> మీరు పరలోకమందున్న మీ తండ్రికి కుమారులై యుండునట్లు మీ శత్రువులను ప్రేమించుడి. మిమ్మును హింసించు వారికొరకు ప్రార్థన చేయుడి. ఆయన చెడ్డవారిమీదను మంచివారిమీదను తన సూర్యుని ఉదయింపజేసి, నీతిమంతులమీదను, అనీతి మంతులమీదను వర్షము కురిపించుచున్నాడు (మత్తయి 5:44-45).

చెడ్డవారి మీద కూడా సూర్యుడు ఉదయిస్తాడు, వారికి వేడిమి కలిగిస్తాడు, వారి పంటలు ఎదుగునట్లు చేస్తాడు అను వాస్తవము, ఆయనను ద్వేషించు పాపి పక్షమున కూడా దేవుడు సహనమును కనికరమును చూపుచున్నాడు అని కనుపరుస్తుంది. మరియు మానవులందరూ దేవుని గుణమును అనుకరింప బాధ్యత కలిగియున్నారు కాబట్టి, మనమంతా మన విరోధులను ప్రేమించి వారి కొరకు ప్రార్థించు బాధ్యత కలిగియున్నాము.

వర్ణమాలకు మరొక వైపున, కొంత సాధారణ ప్రత్యక్షత చాలా తక్కువమంది ప్రజలకు మాత్రమే తెలుసు కాబట్టి, అది విశేష ప్రత్యక్షతను పోలినదిగా కనబడుతుంది. ఉదాహరణకు, యేసు క్రీస్తు యొక్క జీవితము, మరణము మరియు పునరుత్థాన చరిత్రను పరిగణించండి. మనము ఇంతకు ముందే చెప్పినట్లు, చరిత్ర సాధారణ ప్రత్యక్షతలో భాగమైయున్నది. దేవుడు ఎలాంటి సన్నివేశములకు అనుమతి ఇస్తాడు మరియు ఆయన కాలములన్నిటిలో లోకమును ఏ విధంగా శాసించాడు అను విషయమును పరిశీలన చేసినప్పుడు, ఆయనను గూర్చి మనము ఎన్నో విషయములను నేర్చుకోవచ్చు. మరియు విమోచన చరిత్ర, ప్రత్యేకముగా యేసు క్రీస్తు యొక్క కార్యము, దేవుని గూర్చి, మనలను గూర్చి, మరియు రక్షణను గూర్చి మనకు ఎన్నో విషయములను నేర్పిస్తుంది.

అపొ. 17:30-31లో పునరుత్థాన చరిత్రను పౌలు వివరించిన విధానమును వినండి:

> ఆ అజ్ఞానకాలములను దేవుడు చూచి చూడనట్టుగా ఉండెను; ఇప్పుడైతే అంతటను అందరును మారుమనస్సు పొందవలెనని మనుష్యులకు ఆజ్ఞాపించుచున్నాడు ఎందుకనగా తాను నియమించిన మనుష్యునిచేత నీతి ననుసరించి భూలోకమునకు తీర్పుతీర్చ బోయెడి యొక దినమును నిర్ణయించియున్నాడు. మృతులలోనుండి ఆయనను లేపినందున దీని నమ్ముటకు అందరికిని ఆధారము కలుగజేసియున్నాడు (అపొ. 17:30-31).

దేవుడు సర్వలోకమునకు తీర్పుతీర్చుటకు ఒక దినమును నిర్ణయించాడు అనుటకు యేసు క్రీస్తు పునరుత్థానము అను చారిత్రిక వాస్తవము రుజువైయున్నది అని పౌలు వాదించాడు. రాబోవు తీర్పు దినము అంతట అందరినీ మారుమనస్సుపొంద బద్ధులను చేస్తుంది అని కూడా అతడు వాదించాడు. మరొక మాటలో, పునరుత్థానము అను చారిత్రిక వాస్తవమును గూర్చిన సాధారణ ప్రత్యక్షత ప్రలందరినీ బద్ధులను చేస్తుంది.

ఇట్టి సాధారణ ప్రత్యక్షత విశేష ప్రత్యక్షతకు ఎంతో పోలిక కలిగియున్నది, ఎందుకంటే ఇది అరుదైనది మరియు అసామాన్యమైనది. యేసు జీవించుటను మరియు మరణించుటను ఎక్కువమంది ప్రజలు చూడలేదు. మరియు స్వయంగా ఆయన జీవము మరియు మరణము కూడా ఎంతో అసాధారణమైనవి; అవి ఏ ఇతర మానవ జీవితము లేక మరణము కంటే భిన్నమైనవి. మరియు ఆయన పునరుత్థానము నిస్సందేహముగా ఆశ్చర్యకరమైనది. అయినను, అవి విశేష ప్రత్యక్షత స్థాయికి చేరుకోలేవు, ఎందుకంటే మనము ఎలా మారుమనస్సు పొందాలో లేక దేవునికి సంపూర్ణ సమర్పణ అంటే ఏమిటో అవి మనకు తెలియజేయవు.

**ప్రాముఖ్యత.** రెండవదిగా, క్రైస్తవ నీతిశాస్త్రములో నైతికమైన నిర్ణయాలను తీసుకొనుటకు మనము సాధారణ ప్రత్యక్షత యొక్క ప్రాముఖ్యతను ఉద్ఘాటించాలి. సృష్టి మరియు చరిత్ర ద్వారా ప్రత్యక్షపరచబడిన ఆయన గుణములోని విషయములను గుర్తించుటకు మరియు వాటికి అనుగుణంగా జీవించుటకు దేవుడు మానవాళి అంతటిని సంజాయిషీదారులనుగా చేస్తాడు.

ఆరంభములో, సృష్టి మరియు చరిత్ర ద్వారా దేవుని గూర్చి మనము నేర్చుకొను విషయములకు ఇంత విలువనిచ్చుట అనేకమంది క్రైస్తవులకు వింతగా అనిపించవచ్చు. ఎందుకంటే, ఇతర ప్రత్యక్షతలన్నిటి కంటే ఎక్కువగా లేఖనమును ఉద్ఘాటించుట ప్రొటెస్టెంట్ వేదాంతశాస్త్రము యొక్క విశేషమైన గురుతు అయ్యున్నది. అయితే వాస్తవము ఏమిటంటే, మన దినములలో లేఖనమును మనము ప్రత్యక్షత యొక్క ఉన్నతమైన రూపముగా కొనియాడినప్పటికీ, ప్రొటెస్టెంట్లు ఎల్లప్పుడూ సాధారణ ప్రత్యక్షత యొక్క అర్హతను మరియు కట్టుబడియుండు అధికారమును ఉద్ఘాటించారు. ఉదాహరణకు, వెస్ట్మినిస్టర్ *కన్ఫెషన్ ఆఫ్ ఫెయిత్* 1వ అధ్యాయము, 1వ భాగములో ఈ మాటలతో ఆరంభమవుతుంది:

> ప్రకృతి యొక్క వెలుగు, సృష్టి యొక్క కార్యములు మరియు దైవకృతము మనుష్యుని నిరుత్తరులనుగా చేయు దేవుని మంచితనమును, జ్ఞానమును మరియు శక్తిని బయలుపరుస్తాయి; అయినను అవి రక్షణకు అవసరమైన దేవునిని గూర్చి మరియు ఆయన చిత్తమును గూర్చిన జ్ఞానమును అనుగ్రహించుటకు సరిపోవు.

ఆయన సృజించినవాటి ద్వారా మరియు ఆయన సృజించినవాటిలో తరచుగా పాలుపంచుకొనుట ద్వారా దేవుడు తన గుణమును కనుపరచాడు. మరియు దేవుడు స్వయంగా నిస్సందేహమైన

ప్రమాణమైయున్నాడు కాబట్టి, మనము సాధారణ ప్రత్యక్షత ద్వారా మనకు కలుగు ఆయన స్వయం-ప్రత్యక్షతకు విధేయత చూపు బాధ్యతను కలిగియున్నాము. రోమా 1:18-20లో ఈ ఆలోచనలను వ్యక్తపరుస్తూ పౌలు ఇలా వ్రాశాడు:

> దుర్నీతిచేత సత్యమును అడ్డగించు మనుష్యులయొక్క సమస్త భక్తిహీనతమీదను, దుర్నీతిమీదను దేవుని కోపము పరలోకమునుండి బయలుపరచబడుచున్నది. ఎందుకనగా దేవునిగూర్చి తెలియ శక్యమైనదేదో అది వారి మధ్య విశదమైయున్నది; దేవుడు అది వారికి విశదపరచెను. ఆయన అదృశ్య లక్షణములు, అనగా ఆయన నిత్యశక్తియు దేవత్వమును, జగదుత్పత్తి మొదలుకొని సృష్టింపబడిన వస్తువులను ఆలోచించుటవలన తేటపడుచున్నవి గనుక వారు నిరుత్తరులై యున్నారు (రోమా 1:18-20).

సాధారణ ప్రత్యక్షత దేవుని మీద నమ్మికకు సంబంధించిన ప్రామాణికత లేక ప్రమాణమైయున్నది మరియు ఇది ప్రజలందరికీ వర్తిస్తుంది. సాధారణ ప్రత్యక్షత అందరికీ వర్తించు ఒక ప్రమాణము కాబట్టి, దేవుడు బయలుపరచినదానికి విరుద్ధముగా క్రియలు చేయు ప్రతి ఒక్కరు పాపము చేయువారైయున్నారు.

ఇదే ఆలోచన రోమా. 1:32లో మరింత స్పష్టముగా కనబడుతుంది, అక్కడ దేవుడు తనను సృష్టిలో బయలుపరచుకొనుచుండగా ఆయనను తిరస్కరించువారిని గూర్చి పౌలు ఇలా వ్యాఖ్యానించాడు:

> ఇట్టి కార్యములను అభ్యసించువారు మరణమునకు తగినవారు అను దేవుని న్యాయ విధిని వారు బాగుగ ఎరిగియుండి[రి] (రోమా. 1:32).

ఇక్కడ పౌలు సాధారణ ప్రత్యక్షతను "విధి" అని పిలుచుచున్నాడు. ఇతర అనువాదములు ఈ పదమును "ఆజ్ఞ" లేక "తీర్పు" అని పిలుస్తాయి. అయితే, ఇక్కడ ముఖ్యమైన ఆలోచన మాత్రం స్పష్టముగా ఉన్నది: సాధారణ ప్రత్యక్షత అందరికీ స్పష్టముగా కనిపించు బయలుపరచబడిన ప్రామాణికత అయ్యున్నది మరియు విధేయులు కావాలని దేవుడు అందరికీ ఆజ్ఞాపించుచున్నాడు.

ఇప్పుడు, ఈ ప్రామాణికత అందరికీ ప్రామాణికతగా ఉన్నదను పౌలు యొక్క ఆలోచనకు అనేకమంది సమ్మతి చూపరు. మనము ఈ విషయములను సృష్టి నుండి నేర్చుకోలేదు అని, మరియు ఈ సమాచారమును ప్రకృతి మరియు చరిత్ర నుండి సేకరించుట సాధ్యము కాదు అని మనలో చాలామందిమి అనుకుంటాము. పౌలు దినములలో కూడా ఇలానే జరిగింది, కాబట్టి సాధారణ ప్రత్యక్షతలోని ఈ వాస్తవములను చాలామంది ప్రజలు ఎందుకు అర్థము చేసుకోలేరు అను విషయమును గూర్చిన చర్చను అపొస్తలుడు చేర్చాడు. రోమా. 1:21లో అతడు ఇలా వివరించాడు:



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

> మరియు వారు దేవుని నెరిగియు ఆయనను దేవునిగా మహిమపరచలేదు, కృతజ్ఞతాస్తుతులు చెల్లింపనులేదు గాని తమ వాదములయందు వ్యర్థులైరి (రోమా. 1:21).

సాధారణ ప్రత్యక్షత మనతో స్పష్టముగా మాట్లాడుచున్నప్పటికీ, ఇతర అర్థముల వెలుగులో దీని యొక్క స్పష్టమైన అర్థమును మనము తిరస్కరిస్తాము అని పౌలు చెబుతున్నాడు. ప్రాచీన అవిశ్వాసులు అబద్ధ దేవతలను ఆవిష్కరించారు. ఆధునిక అవిశ్వాసులు సృష్టి అనుకోకుండా కలిగింది అని చెబుతారు. మరియు అనేకమంది క్రైస్తవులు సహితము సృష్టిని గూర్చి ఆధునిక అవిశ్వాసము దృష్ట్యా ఆలోచించుటకు అలవాటు పడిపోయారు. అయినప్పటికీ, సృష్టిలో దేవుని ప్రత్యక్షత ఇప్పటికీ అందరికీ వర్తిస్తుంది. ఇది మనము అనుగుణ్యము చూపవలసిన దేవుడు బయలుపరచిన ప్రమాణమైయున్నది.

బహుశా, 19వ కీర్తన 1వ వచనములో దావీదు వ్రాసిన మాటలను పౌలు ఉపయోగించుచుండవచ్చు:

> ఆకాశములు దేవుని మహిమను వివరించుచున్నవి; అంతరిక్షము ఆయన చేతిపనిని ప్రచురపరచుచున్నది (కీర్తనలు 19:1).

ఏది ఏమైనా, పరలోకము మరియు మిగిలిన సృష్టి యావత్తు సాధారణ ప్రత్యక్షతలో అత్యంత సాధారణమైన విషయములైయున్నవి. ఇప్పటివరకు జీవించిన ప్రజలందరు ఆకాశము యొక్క వైశాల్యమును చూసే ఉంటారు. ఇట్టి జ్ఞానము చాలా సామాన్యమైనది. అత్యంత సాధారణమైన ప్రత్యక్షత అందరికీ వర్తించునదిగా మరియు అధికారికముగా ఉన్నప్పుడు, సాధారణ ప్రత్యక్షతలోని మరింత విశేషమైన రకములలో కూడా అధికారికమైనవిగా ఉంటాయి.

సాధారణ ప్రత్యక్షత అనేక రకములలో కలుగుతుంది అని మరియు ఆ రకములు అన్నీ దేవుని ప్రమాణములను బయలుపరుస్తాయని చూశాము కాబట్టి, ఇప్పుడు విశేష ప్రత్యక్షతను దేవుడు బయలుపరచిన మరొక ప్రమాణముగా మనము చూడాలి.

## విశేష ప్రత్యక్షత

సాధారణ ప్రత్యక్షత మన జీవితముల కొరకు దేవుడు బయలుపరచిన ప్రామాణికతలో భాగమైయున్నది అని నమ్ముటను మనము సులువైన విషయముగా ఎంచినా ఎంచకపోయినా, విశేష ప్రత్యక్షత మన జీవితములకు వర్తించు ఒక ప్రమాణమైయున్నది అని క్రైస్తవులందరూ సులువుగా గుర్తించాలి. సాధారణ ప్రత్యక్షతలో మనము చూసిన విధముగానే, విశేష ప్రత్యక్షత యొక్క సంక్లిష్టత మరియు క్రైస్తవ నీతిశాస్త్రము కొరకు దాని యొక్క ప్రాముఖ్యత మీద మనము దృష్టిపెడదాము.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

**సంక్లిష్టత.** మొదటిగా, విశేష ప్రత్యక్షత సంక్లిష్టమైయున్నది, మరియు అనేక రకములలో మన యొద్దకు వస్తుంది. ఈ రకములు చాలా మౌఖిక లేక వ్రాతపూర్వక వాక్యము మీద ఆధారపడతాయి, కాని వీటన్నిటిలో సృష్టి యొక్క సామాన్య కార్యకలాపాలను మించిన విధముగా దేవుడు ప్రజలతో సంభాషించు విధానములు భాగమైయుంటాయి. మనము లేఖనమును అవలోకనం చేయుచుండగా, విశేష ప్రత్యక్షతకు అనేక విభిన్నమైన ఉదాహరణలను మనము కనుగొంటాము. కొన్ని సందర్భాలలో దేవుడు దృశ్యమైన రీతిలో ప్రత్యక్షమవుతాడు మరియు సమూహములతో లేక వ్యక్తులతో వినబడు విధముగా మాట్లాడతాడు. మరికొన్ని సందర్భాలలో ఆయన స్వరం వినబడుతుందిగాని ఆయన కనిపించడు. ఇతర సందర్భములలో ఆయన తన ప్రజలకు ప్రత్యక్షమైయ్యే దేవదూతల వంటి మధ్యవర్తుల ద్వారా సంభాషిస్తాడు. తన విశేష ప్రత్యక్షతను పొందుకొనిన ప్రజలకు తాను బయలుపరచిన విషయములను వ్రాయమని కూడా దేవుడు సాధారణముగా హెచ్చరిస్తాడు, మరియు ఈ వ్రాతపూర్వక నివేదికను లేఖనము అని పిలుస్తారు, మరియు ఇది విశేష ప్రత్యక్షతలో ఒక రకమైయున్నది.

ఇప్పుడు, ఈ విభిన్నమైన రకములైన విశేష ప్రత్యక్షతలు ఎంత భిన్నముగా ఉన్నప్పటికీ, ఇవన్నీ ఒక రకముగా "విశేషమైనవి"గా ఉన్నాయి, ఎందుకంటే ఇవి దేవునికి మానవునికి మధ్య ఒక అసాధారణమైన లేక ఆశ్చర్యకరమైన సంభాషణకు ప్రాతినిధ్యం వహిస్తాయి. ఆయన ప్రజలతో మరింత సూటిగా సంభాషించుటకు దేవుడు ప్రాకృతిక సన్నివేశముల క్రమమునకు అంతరాయము కలిగించుట దీనిలో భాగమైయున్నది.

ఈ విభిన్నమైన ప్రత్యక్షత రకములు ఈ సామాన్య బంధమును కలిగియున్నప్పటికీ, కొన్ని తక్కువ మధ్యవర్తిత్వముతో సూటిగా దేవుని యొద్ద నుండి వస్తాయి కాబట్టి వాటి మధ్య వ్యత్యాసమును మనము కనుగొనవచ్చు. మరింత దూరమైన మధ్యవర్తిత్వము ద్వారా వచ్చేవి తక్కువ "విశేషత" కలిగినవి; వీటిని గూర్చి మనము సాధారణ ప్రత్యక్షత యొక్క సరిహద్దులో ఉన్నవిగా కూడా ఆలోచించవచ్చు. దేవుని యొద్ద నుండి సూటిగా కలుగునవి, అత్యంత "విశేషమైనవి"గా ఉన్నాయి.

మోషే దేవునితో సూటిగాను, వ్యక్తిగతముగాను మాట్లాడాడు. నిర్గమ. 33:11లో మనము చదువునట్లు:

> మనుష్యుడు తన స్నేహితునితో మాటలాడునట్లు యెహోవా మోషేతో ముఖాముఖిగా మాటలాడుచుండెను (నిర్గమ. 33:11).

విశేష ప్రత్యక్షత యొక్క వర్ణమాలలోని మరొక వైపున మనము కలలు వంటివాటిని చూస్తాము. కలలలో విశేష ప్రత్యక్షత యొక్క ప్రాముఖ్యత ఒక వ్యక్తి చూసే దర్శనములలో లేదుగాని, దేవుడు ఒక సత్యమును ఆ వ్యక్తికి తెలియజేయుటకు ఈ ప్రాకృతిక విధానమును ఉపయోగించుకొను వాస్తవములో ఉన్నది.

ఉదాహరణకు, ఆదికాండము 41లో ఏడు బక్క ఆవులు ఏడు బలిసిన ఆవులను తినుటను గూర్చి ఫరో చూసిన ఒక కలను గూర్చిన కథనమును మనము కనుగొంటాము. ఆ కల అసాధారణమైనది అని ఫరోకు తెలుసు, మరియు ఆ కల భావమును తెలియజేయమని అతడు తన సలహాదారులను అడిగిన విధానములో ఇది రుజువవుతుంది. అయితే అతని కల అసాధారణమైనది అని ఫరోకు ఎలా తెలుసు? కలలో దేవుడు ఫరోతో సూటిగా మాట్లాడలేదు, లేక మత్తయి 1లో యోసేపుతో ఆయన చేసినట్లు అతనితో మాట్లాడుటకు ఒక దేవదూతను కూడా పంపలేదు. ఫరో దర్శనములో విశేషత ఏమిటంటే, ఫరోతో మాట్లాడుటకు దేవుడు దానిని ఉపయోగించుకున్నాడు. దేవుడు కలను ఉపయోగించుకొనుటతో పాటుగా, సాధారణ ప్రత్యక్షతలో భాగముగా సాధారణముగా కనిపించు కలల కంటే ఈ ప్రత్యక్షత విభిన్నమైనదికాదు.

క్లుప్తంగా, మోషే వంటివారికి దేవుడు ప్రత్యక్షమగుట వంటి కొన్ని విశేష ప్రత్యక్షతలు అసాధారణమైనవి మరియు అద్భుతమైనవి. అయితే, ఇతర విశేష ప్రత్యక్షత సాధారణ, ప్రాకృతిక మానవ జీవితమును పోలిన విధముగా ఉంటుంది.

మన దినమున అత్యంత సామాన్య రకమైన విశేష ప్రత్యక్షత (మరియు సార్వత్రికముగా ఆమోదించబడు ప్రస్తుత ప్రత్యక్షత రకము) లేఖనమైయున్నది. మరియు లేఖనములో కూడా ఎంతో విశేషమైన భాగములు మరియు చాలా సాధారణమైన భాగములు కూడా ఉన్నాయి. ఉదాహరణకు, నిర్గమ. 31:18 ప్రకారం, దేవుడు స్వయంగా పది ఆజ్ఞలను వ్రాశాడు, మరియు అవి "దేవుని వ్రేలితో వ్రాయబడిన రాతి పలకల" మీద ఇవ్వబడినవి.

అయితే, ఇతర వాక్యభాగములు, సాధారణ ప్రత్యక్షతను వ్యాఖ్యానించిన అన్యుల ద్వారా వ్రాయబడినవి. ఉదాహరణకు, అపొ. 17:28లో, తన గ్రీకు శ్రోతలతో పౌలు ఈ మాటలను మాట్లాడాడు:

> అటువలె, మనమాయన సంతానమని మీ కవీశ్వరులలో కొందరును చెప్పుచున్నారు (అపొ. 17:28).

ఇక్కడ పౌలు అన్య కవి యొక్క మాటలను ఉద్ఘాటించాడు, మరియు ఈ విధంగా ఈ అన్య కవి యొక్క మాటలు విశేష ప్రత్యక్షతలో భాగమైయ్యాయి.

ఇతర సామాన్య సాహిత్య భాగములు ఏవనగా, బైబిలు రచయితలు సేకరించిన కొన్ని సామెతలు, అన్య కవుల యొక్క ఇతర మాటలు, మరియు ఎజ్రా 4లో పారసీక రాజు అయిన కోరేషు యూఫ్రటీసు ప్రాంతమునకు అద్దరినున్న తన సేవకులకు వ్రాసి ఇచ్చిన లేఖల ప్రతుల వంటివి.

విశేష ప్రత్యక్షత సంక్లిష్టమైనది, మరియు అనేక రకములుగా మనముందుకు వస్తుంది. ఈ రకములలో చాలా వరకు వ్రాయబడిన లేక మాట్లాడబడిన వాక్యము మీద ఆధారపడియుంటాయి, కాని ఇవన్నీ సృష్టి



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

యొక్క సాధారణ కార్యనిర్వహణను మించిన విధముగా దేవుడు ప్రజలతో సంభాషించిన విధానములైయున్నవి.

**ప్రాముఖ్యత.** రెండవదిగా, సమస్త విశేష ప్రత్యక్షత క్రైస్తవ నీతిశాస్త్రము కొరకు ప్రాముఖ్యమైనది ఎందుకంటే విశేష ప్రత్యక్షత మన కొరకు నిర్ణాయకమైనది; సమస్త విశేష ప్రత్యక్షత మనమంతా అనుసరించవలసిన ప్రామాణికత అయ్యున్నది. ఉదాహరణకు, అపొ. 17:28లో పౌలు అన్య కవీశ్వరులైన అరాతు మరియు క్లియెంతేల మాటలను ఉపయోగిస్తూ, వారి మాటలలో నుండి మానవాళి అంతటికి వర్తించు అనువర్తనమును వెలికితీశాడు. అపొ. 17:28-30ని వినండి:

> అటువలె, మనమాయన సంతానమని మీ కవీశ్వరులలో కొందరును చెప్పుచున్నారు. కాబట్టి మనము దేవుని సంతానమై యుండి, మనుష్యుల చమత్కార కల్పనలవలన మల్చబడిన బంగారమునైనను వెండినైనను రాతినైనను దేవత్వము పోలి యున్నదని తలంపకూడదు ఆ అజ్ఞానకాలములను దేవుడు చూచి చూడనట్టుగా ఉండెను; ఇప్పుడైతే అంతటను అందరును మారుమనస్సు పొందవలెనని మనుష్యులకు ఆజ్ఞాపించుచున్నాడు (అపొ. 17:28-30).

"మనమాయన సంతానము" అను మాటల యొక్క అన్య మూలముల తరువాత కూడా, దేవుని యొక్క అధికారిక అపొస్తలునిగా పౌలు వాటిని ఉపయోగించుట ఈ మాటలను మానవాళి కొరకు దేవుని యొక్క విశేషమైన ప్రత్యక్షతగా మార్చివేస్తాయి, మరియు వాటిని అందరు అనుసరించవలసిన ప్రామాణికతగా చేసి, "అంతట అందరును మారుమనస్సు పొందవలెను" అనుటకు బద్ధులను చేశాయి.

మరియు అన్యుల నుండి వెలికితీయబడిన మాటలకే అంత బలము ఉంటే, మరింత విశేషమైన ప్రత్యక్షత మనలను మరిఎక్కువగా బద్ధులనుగా చేస్తుంది. వాస్తవానికి, ఈ విషయమును స్వయంగా లేఖనము ఉద్ఘాటించుటను మనము చూస్తాము. ఉదాహరణకు, యిర్మీయా 25:8-9లో యెరూషలేము నివాసులు మరలా మరలా ఆయన ప్రవక్తలను తిరస్కరించిన తరువాత దేవుడు వారికి చెప్పిన మాటలను వినండి:

> సైన్యములకధిపతియగు యెహోవా ఈలాగు సెలవిచ్చుచున్నాడు—మీరు నా మాటలను ఆలకింపక పోతిరి గనుక నేను ఉత్తరదేశములోనున్న సర్వజనములను, నా సేవకుడైన నెబుకద్రెజరను బబులోనురాజును పిలువనంపించుచున్నాను; ఈ దేశముమీదికిని దీని నివాసులమీదికిని చుట్టునున్న యీ జనులందరి మీదికిని వారిని రప్పించుచున్నాను; ఈ జనులను శాపగ్రస్తులగాను విస్మయాస్పదముగాను

> అపహాస్యాస్పదముగాను ఎప్పటికిని పాడుగాను ఉండజేసెదను (యిర్మీయా 25:8-9).

ప్రజలు దేవుని ప్రవక్తల మాటలు వినుటకు నిరాకరించారు కాబట్టి, వారి మీద తీవ్రమైన నిబంధన తీర్పు రాబోవుచున్నది అని దేవుడు వారిని గద్దించి, వారు పశ్చాత్తాపపడని పక్షమున వారిని "ఎప్పటికిని పాడుగా ఉండజేసెదను" అని హెచ్చరించాడు. దేవుడు బైబిలు ప్రవక్తలు మరియు అపొస్తలులు వంటి తన అధికారిక ప్రతినిధుల ద్వారా సత్యమును బయలుపరచినప్పుడు, ఈ విశేష ప్రత్యక్షత నిస్సందేహముగా అందరికీ వర్తిస్తుంది.

ఇప్పుడు, మన దినమున, మన మధ్యలో జీవించు అధికారిక అపొస్తలులు మరియు ప్రవక్తలు లేరు. అయితే మనకు బైబిలు ఉన్నది, మరియు అది అన్ని కాలములలోని ప్రజలందరికీ వర్తిస్తుంది. నేడు మన కొరకు లేఖనము అత్యంత ఔచిత్యమైన ప్రత్యక్షత రకమైయున్నది కాబట్టి, మన తరువాత రెండు పాఠములలో దానిని మనము మరింత వివరముగా చర్చిద్దాము. అయితే, ప్రస్తుతానికి, మనము అస్తిత్వ ప్రత్యక్షత, అనగా మానవ వ్యక్తిత్వముల ద్వారా దేవుని ప్రత్యక్షతను చూడవలసియున్నది.

## అస్తిత్వ ప్రత్యక్షత

వేదాంతవేత్తలు సహజంగా "అస్తిత్వ ప్రత్యక్షత"ను గూర్చి మాట్లాడకపోయినప్పటికీ, వ్యక్తిత్వముల ద్వారా దేవుడు ఎల్లప్పుడూ తననుతాను బయలుపరచుకుంటాడు అను ఆలోచనను ప్రొటెస్టెంట్ వేదాంతశాస్త్రము సాధారణ ప్రత్యక్షతలో భాగముగా గుర్తించింది. మరొక మాటలో, ఇక్కడ మనము ఒక క్రొత్త రకమైన ప్రత్యక్షతను ప్రతిపాదించుటలేదుగాని, వేదాంతవేత్తలు అనేక శతాబ్దములుగా అంగీకరించిన అదే ప్రత్యక్షతను విభిన్నమైన విధానములో విభాగించుచున్నాము.

ఉదాహరణకు, *వెస్ట్మినిస్టర్ కన్ఫెషన్ ఆఫ్ ఫెయిత్* లోని 1వ అధ్యాయము, 10వ భాగమును వినండి:

> మతము యొక్క వివాదములన్ని నిర్ధారించబడగల, మరియు సభల యొక్క శాసనములన్ని, పురాతన రచయితల యొక్క అభిప్రాయములు, పురుషుల సిద్ధాంతములు, మరియు రహస్య ఆత్మలు పరీక్షించబడగల, మరియు మనము ఆధారపడగల తీర్పుల నిచ్చి ఉన్నతమైన న్యాయాధిపతి లేఖనములో మాట్లాడుతున్న పరిశుద్ధాత్మ తప్ప మరి ఎవరును లేరు.

మతమునకు సంబంధించిన వివాదములన్నిటిలో అత్యున్నతమైన న్యాయాధిపతి పరిశుద్ధాత్మ అయ్యున్నాడు అని, మరియు పరిశుద్ధాత్మ యొక్క తీర్పుల కొరకు ఖచ్చితమైన మార్గదర్శి బైబిలు అయ్యున్నది అని కన్ఫెషన్ తెలియజేస్తుంది. అయితే మిగిలినవాటన్నిటికి తీర్పుతీర్చు అత్యున్నతమైన

ప్రత్యక్షపరచబడిన ప్రమాణముగా లేఖనమును గుర్తించుట ద్వారా, ఈ మిగిలినవాటిని కన్ఫెషన్ నిరుపయోగమైనవిగా లేక దుర్బలమైనవిగా ప్రక్కనబెట్టదు. వాస్తవానికి, కన్ఫెషన్ తెలియజేయుచున్న ఇతర మూలములన్నిటి యొక్క విలువను గుర్తిస్తుంది. దేవుడు తన చిత్తమును తన ప్రజలకు బయలుపరచుటకు సలహాలను, ప్రాచీన రచయితలను, ప్రజల సిద్ధాంతములను మరియు ఆత్మలను ఉపయోగించాడు, అయితే వీరి నిర్ధారణలు అన్ని లేఖనమునకు అనుగుణంగా ఉండాలి.

ఈ మానవ తీర్పులను మనము "అస్తిత్వ ప్రత్యక్షత" రకములు అని పిలువవచ్చు. వీటిలో ఏది కూడా చరిత్ర లేక సృష్టి యొక్క సాధారణ వ్యక్తీకరణ కాదు, మరియు ఏది కూడా దేవుని నుండి కలిగిన సూటైన సంభాషణ కాదు. బదులుగా, ప్రతిదానిలో మానవుల ద్వారా దేవుడు ఇచ్చిన ప్రత్యక్షత భాగమైయున్నది, అది ఒక ప్రజల గుంపు ద్వారా కలిగిన సామూహిక వేదాంతశాస్త్ర నిర్ధారణ కావచ్చు, లేక వ్యక్తుల యొక్క నిర్ధారణలు, లేక విశ్వాసులలో అంతరంగ పరిశుద్ధాత్మ నడిపింపు కూడా కావచ్చు. సాధారణ మరియు విశేష ప్రత్యక్షతలో మనము చూసిన విధముగానే, అస్తిత్వ ప్రత్యక్షత యొక్క సంక్లిష్టతను ముందు చూద్దాము మరియు తరువాత క్రైస్తవ నీతిశాస్త్రము కొరకు దాని యొక్క ప్రాముఖ్యతను చూద్దాము.

మొదటిగా, అస్తిత్వ ప్రత్యక్షతను రెండు భాగములుగా విభాగించవచ్చు: అస్తిత్వ ప్రత్యక్షతలోని బాహ్య విషయములు, మరియు అస్తిత్వ ప్రత్యక్షతలోని అంతర్గత విషయములు.

**బాహ్యమైన.** అస్తిత్వ ప్రత్యక్షత యొక్క బాహ్య విషయములలో ఇవి ఉంటాయి: మానవ ఉనికి; మానవ వివేచన, వ్యక్తిగత మరియు సామూహిక; మరియు మానవ ప్రవర్తన. మానవ ఉనికిని ఒక రకమైన ప్రత్యక్షతగా మనము పరిగణించవచ్చు, ఎందుకంటే మానవులు దేవుని స్వరూపమందు చేయబడ్డారు. అనగా, ఒక భావనలో, మనలో ప్రతి ఒక్కరము దేవుని ప్రతిరూపము లేక ఛాయ అయ్యున్నాము. మానవులు దేవుని మహిమను మరియు గౌరవమును ప్రతిబింబించు స్వరూపములైయున్నారు. మరియు మనము ఆయన గుణమును ప్రతిబింబిస్తాము కాబట్టి, ప్రజలను చూచుట ద్వారా మనము దేవునిని గూర్చి అనేక విషయములను నేర్చుకోవచ్చు.

వ్యక్తిగత మరియు సామూహిక మానవ వివేచన అస్తిత్వ ప్రత్యక్షతలో ఒక రకమైయున్నది అను మన రెండవ బిందువు, మనము దేవుని స్వరూపమందు సృజించబడితిమి అను వాస్తవముతో దగ్గరగా ముడిపడియున్నది. ఆది. 1:26లో మోషే మానవాళి సృజించబడిన చరిత్రను గూర్చి నమోదు చేసిన విధానమును వినండి:

> దేవుడు మన స్వరూపమందు మన పోలికె చొప్పున నరులను చేయుదము;
> వారుసముద్రపు చేపలను ఆకాశ పక్షులను పశువులను సమస్త భూమిని
> భూమిమీద ప్రాకు ప్రతి జంతువును ఏలుదురుగాకనియు పలికెను (ఆది. 1:26).



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

మనము దేవుని స్వరూపమందు చేయబడితిమి అను వాస్తవము నుండి మనము అనేక అనుమితులను వెలికితీయగలిగినప్పటికీ, మనము ఈ ఆలోచనను మొదటిసారిగా లేఖనములో చూసినప్పుడు, దీనితో ముడిపడియున్న అర్థము ఏమిటంటే, మానవులు లోకమును పాలించుటకు దేవుడు వారికి అధికారమును అనుగ్రహిస్తాడు. మానవులు అధికారమును ఉపయోగించునప్పుడు, మనము దేవుని గుణమును బయలుపరచుచున్నాము అనునది ఒక అంతర్భావమైయున్నది.

ఆది. 2:19లో మరొక విధముగా ఈ క్రియాశీలకము పని చేయుటను మనము చూస్తాము, అక్కడ ఈ మాటలను మనము చదువుతాము:

> దేవుడైన యెహోవా ప్రతి భూజంతువును ప్రతి ఆకాశపక్షిని నేలనుండి నిర్మించి, ఆదాము వాటికి ఏ పేరు పెట్టునో చూచుటకు అతని యొద్దకు వాటిని రప్పించెను. జీవముగల ప్రతిదానికి ఆదాము ఏ పేరు పెట్టెనో ఆ పేరు దానికి కలిగెను (ఆది. 2:19).

దేవుడు మనకు ఇచ్చిన అధికారమును మానవుడు ఉపయోగించుటను లేఖనములో ఇక్కడ మనము మొదటిసారి చూస్తాము. మరియు ఈ ఉదాహరణను గూర్చి మనము ఇంకా ఏమి చెప్పినను, ఆదాము జంతువులకు పేర్లను పెట్టినప్పుడు అతడు ఆలోచనను మరియు వివేచనను ఉపయోగించాడు అనునది వాస్తవమైయున్నది. కాబట్టి, దేవుడు అనుగ్రహించిన అధికారమును ఉపయోగిస్తూ మానవులు ఆలోచన చేసినప్పుడు మరియు వివేచించినప్పుడు, మనము దేవుని గుణమును ప్రతిబింబించుచున్నాము.

మరియు "సభలు ... పురాతన రచయితలు, పురుషుల సిద్ధాంతములు, మరియు రహస్య ఆత్మల"ను గూర్చి వెస్ట్మినిస్టర్ కన్ఫెషన్ ఆఫ్ ఫెయిత్ మాట్లాడునప్పుడు అది ఇలాంటి కార్యములను గూర్చియే మాట్లాడుతుంది.

ఉదాహరణకు, క్రైస్తవ్యమును స్వీకరించిన అన్యుల ఆచారములను గూర్చి వివేచించుటకు యెరూషలేములో సంఘ నాయకులు సమావేశమయ్యారు అని అపొ. 15లో మనము చదువుతాము. పేతురు మరియు పౌలు వంటి అపొస్తలుల పాలుపంపులు మరియు మద్దతును పొందిన సభ తమ నిర్ధారణలను ఆ కాలములో ఉనికిలో ఉండిన అనేక సంఘములకు లేఖలను వ్రాసి పంపింది. వారి లేఖలలో ఈ క్రింది విషయములు ఉన్నాయని అపొ. 15:28-29లో లూకా నివేదించాడు:

> విగ్రహములకు అర్పించిన వాటిని, రక్తమును, గొంతుపిసికి చంపినదానిని, జారత్వమును విసర్జింపవలెను. ఈ అవశ్యమైన వాటికంటె ఎక్కువైన యే భారమును మీ మీద మోపకూడదని, పరిశుద్ధాత్మకును మాకును తోచెను. వీటికి దూరముగా ఉండుటకు జాగ్రత్తపడితిరా అది మీకు మేలు. మీకు క్షేమము కలుగును గాక (అపొ. 15:28-29).

యెరూషలేము సభ తమను గూర్చి మరియు పరిశుద్ధాత్మను గూర్చి మాట్లాడుతున్నది అని తెలిపిన విషయమును గమనించండి. సంఘము కొరకు సరియైన కార్యవాహినిని నిర్ధారించుటకు దేవుడు వారు కలిసి చేసిన చర్చలను ఉపయోగించుకోగలడు అనునది వారి అవగాహన అయ్యుండినది. అనగా సంఘ సభలు తప్పిదములు లేనివి అని దీని అర్థము కాదుగాని, సత్యమును బయలుపరచుటకు దేవుడు సమూహముగా కూడిన తన ప్రజలను ఉపయోగించుకుంటాడు అనుటకు బైబిలు ఆధారములు ఉన్నవి అని చెప్పుటకు ఇది ఉపయోగకరముగా ఉంటుంది.

సంఘము చిన్న సమూహములుగా కూడినప్పుడు కూడా ఇదే జరుగుతుంది. ఉదాహరణకు, మత్తయి 18:16, 20లో యేసు మాటలను చూడండి:

> అతడు విననియెడల, ఇద్దరు ముగ్గురు సాక్షుల నోట ప్రతి మాట స్థిరపరచబడునట్లు నీవు ఒకరినిద్దరిని వెంటబెట్టుకొని అతనియొద్దకు పొమ్ము... ఏలయనగా ఇద్దరు ముగ్గురు నా నామమున ఎక్కడ కూడి యుందురో అక్కడ నేను వారి మధ్యన ఉందు[ను] (మత్తయి 18:16, 20).

ఇద్దరు లేక ముగ్గురు క్రైస్తవ సాక్ష్యులు సంఘ క్రమశిక్షణకు సంబంధించిన ఒక విషయమును సరిగా నిర్ధారించినప్పుడు, యేసు సంఘమునకు ఇచ్చిన అధికారమును వారు ఉపయోగించుటను తాను సమర్థిస్తాడని యేసు బోధించాడు. కాబట్టి, క్రైస్తవులు చిన్న గుంపులలో కూడుకొని వివేచనలను చేసినప్పుడు, వారి వివేచనలు తప్పిదములు లేనివి కాదుగాని, తన ప్రజలను సత్యములోనికి నడిపించుటకు దేవుడు వ్యక్తిగత మరియు సామూహిక వివేచనలను ఉపయోగించుకుంటాడు అని చెప్పుట మాత్రం సమంజసమే అవుతుంది.

మానవ ఉనికి మరియు వివేచనతో పాటు, మానవ ప్రవర్తనను కూడా దేవుడు అస్తిత్వ ప్రత్యక్షత యొక్క బాహ్య రకముగా ఉపయోగించుకుంటాడు. బైబిలు రచయితలు ఇతరుల ప్రవర్తనను అనుకరించమని తమ పాఠకులను ప్రోత్సహించినప్పుడు లేఖనములో మనము దీనిని తరచుగా చూస్తాము. ఉదాహరణకు, 1 థెస్స. 1:6-7:

> మీరు ... మమ్మును ప్రభువును పోలి నడుచుకొనినవారైతిరి. కాబట్టి మాసిదోనియలోను అకయలోను విశ్వాసులందరికిని మాదిరియైతిరి (1 థెస్స. 1:6-7).

తన మాదిరిని అనుకరించినందుకు, మరియు ఇతరులు అనుకరించుటకు మాదిరి అయినందుకు పౌలు థెస్సలొనీకలోని విశ్వాసులను కొనియాడాడు. పౌలు మరియు థెస్సలొనీక సంఘము దేవుని



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

గుణమును ప్రతిబింబించినంత వరకు, అది ప్రత్యక్షతలో ఒక రకము అవుతుంది. ఫలితంగా, ఇది నైతిక ప్రవర్తనకు ఒక ప్రమాణముగా లేక ప్రామాణికతగా మారింది.

**అంతర్గత.** అస్తిత్వ ప్రత్యక్షతలోని ఈ బాహ్య రకములతో పాటుగా, అస్తిత్వ ప్రత్యక్షతలో అంతర్గత రకములు కూడా ఉన్నాయి. దేవునిని గూర్చిన సత్యమును బయలుపరచుటకు పరిశుద్ధాత్మ మానవులలో కార్యములను చేయుటకు అనేక విధానములను గూర్చి మనము ఆలోచించునప్పటికీ, మనము రెంటి మీద మాత్రమే దృష్టి పెడదాము. మొదటిగా, వేదాంతవేత్తలు సాంప్రదాయికముగా "వెలిగింపు" అని పిలచినదానిని మనము పరిశీలన చేద్దాము. రెండవదిగా, మనస్సాక్షి వంటివాటిలో బయలుపరచబడిన పరిశుద్ధాత్మ యొక్క "అంతర్గత నడిపింపు"ను మనము పరిశోధిద్దాము.

మనము పరిశుద్ధాత్మ యొక్క వెలిగింపును గూర్చి మాట్లాడునప్పుడు, దేవుడు విశ్వాసులకు, మరియు అవిశ్వాసులకు కూడా అనుగ్రహించు అవగాహన అను దైవికమైన వరమును సూచించుచున్నాము. పరిశుద్ధాత్మ ఒక వ్యక్తి యొక్క మనస్సును వెలిగింపజేసినప్పుడు, ఆ వ్యక్తి మునుపు కలిగిలేని ఒక సామర్థ్యము లేక జ్ఞానమును ఆయన అతనికి అనుగ్రహిస్తాడు. వెలిగింపునకు స్పష్టమైన ఉదాహరణలలో ఒకదానిని మనము మత్తయి 16:15-17లో చూస్తాము, అక్కడ మనము ఈ క్రింది కథనమును చదువుతాము:

> అందుకాయన మీరైతే నేను ఎవడనని చెప్పుకొనుచున్నారని వారి నడిగెను. అందుకు సీమోను పేతురు నీవు సజీవుడగు దేవుని కుమారుడవైన క్రీస్తువని చెప్పెను. అందుకు యేసు సీమోను బర్ యోనా, నీవు ధన్యుడవు, పరలోకమందున్న నా తండ్రి ఈ సంగతి నీకు బయలుపరచెనేకాని నరులు నీకు బయలు పరచలేదు (మత్తయి 16:15-17).

యేసే క్రీస్తు అను విషయమును సీమోను పేతురు స్వయంగా కనుగొనలేదు, లేక ఇతరుల నుండి నేర్చుకోనులేదు. బదులుగా, దేవుడు ఆ జ్ఞానమును పేతురుకు సూటిగా బయలుపరచాడు.

అవును, పేతురు కూడా స్వయంగా యేసును కలుసుకున్నాడు, మరియు యేసును గూర్చి అతడు కలిగియుండిన వ్యక్తిగత జ్ఞానము యేసే క్రీస్తు అయ్యున్నాడు అని తాను పొందుకొనిన అవగాహన ప్రక్రియలో భాగమైయున్నది. అయితే ఇట్టి అవగాహనను పొందని అనేకమంది ఇతరులు కూడా యేసును కలుసుకున్నారు. అయితే పేతురులో ఇట్టి అవగాహనను కలిగించుటకు పరిశుద్ధాత్ముడు అతనియందు కార్యము చేశాడు.

1 కొరింథీ. 2లో విశ్వాసులు వెలిగింపబడుటను గూర్చి పౌలు సూటిగా మాట్లాడాడు, అక్కడ 11 మరియు 12 వచనములలో మనము ఇలా చదువుతాము:



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

> ఒక మనుష్యుని సంగతులు అతనిలో నున్న మనుష్యాత్మకేగాని మనుష్యులలో మరి ఎవనికి తెలియును? ఆలాగే దేవుని సంగతులు దేవుని ఆత్మకే గాని మరి ఎవనికి తెలియవు. దేవునివలన మనకు దయచేయబడినవాటిని తెలిసికొనుటకై మనము లౌకికాత్మను కాక దేవుని యొద్దనుండి వచ్చు ఆత్మను పొందియున్నాము (1 కొరింథీ 2:11-12).

విశ్వాసులు మరియు అవిశ్వాసులు అవే వాస్తవములను ఎదుర్కొనునప్పటికీ, వారు వాటిని ఒకే విధముగా అర్థము చేసుకోలేరు అనునది పౌలు యొక్క బిందువు అయ్యున్నది. ప్రజలందరు పరిమితులుగల సృజించబడిన జీవులు కాబట్టి ప్రత్యక్షతను అర్థము చేసుకొనుటలో అందరు ఆటంకములను ఎదుర్కొంటారు. అయితే సువార్తను గూర్చి మరియు దేవుని సత్యమును గూర్చి ఒక అసాధారణమైన అవగాహనను కలిగించుటకు పరిశుద్ధాత్మ విశ్వాసులలో కార్యములు చేస్తాడు. కనీసం, పరిశుద్ధాత్మ నుండి సూటిగా కలుగు యేసు రక్షకుడు అయ్యున్నాడు అను విశ్వాసము మరియు నమ్మకమును విశ్వాసులందరు కలిగియున్నారు. ఫిలిప్పీ. 1:6లో పౌలు వ్రాసినట్లు:

> క్రీస్తునందు విశ్వాసముంచుట [కొరకు] ... ఆయన పక్షమున మీకు అనుగ్రహింపబడెను (ఫిలిప్పీ. 1:29).

ఇక్కడ "అనుగ్రహింపబడెను" అని అనువదించబడిన గ్రీకు పదమునకు అర్థము "ఉచితముగా ఇచ్చుట" అయ్యున్నది. విశ్వసించుటకు అవకాశము ఫిలిప్పీయులకు ఇవ్వబడినది అని పౌలు యొక్క ఉద్దేశము కాదుగాని, యేసునందు వారు కలిగియున్న విశ్వాసము దేవుడు వారికి అనుగ్రహించిన ఉచిత బహుమానమైయున్నది అనునది అతని ఉద్దేశమైయున్నది.

ఆసక్తికరముగా, దేవుడు అవిశ్వాసులను కూడా వెలిగింపజేస్తాడు అని బైబిలు మనకు బోధిస్తుంది. సాధారణ ప్రత్యక్షత ద్వారా దేవుడు అవిశ్వాసులందరికీ సత్యమును తెలియజేస్తాడు అని ఇంతకుముందే మనము చూశాము, కాని పౌలు ఆలోచన ప్రకారం, వెలిగింపజేయుట ద్వారా దేవుడు సత్యమును అవిశ్వాసులకు కూడా తెలియజేస్తాడు. రోమా. 2:14-15లో పౌలు మాటలను వినండి:

> ధర్మశాస్త్రములేని అన్యజనులు స్వాభావికముగా ధర్మశాస్త్రసంబంధమైన క్రియలను చేసినయెడల ... వారి తలంపులు ఒక దానిమీద ఒకటి తప్పు మోపుచు లేక తప్పులేదని చెప్పుచుండగను, ధర్మశాస్త్రసారము తమ హృదయములయందు వ్రాయబడినట్టు చూపుచున్నారు (రోమా. 2:14-15).



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

మరొక మాటలో, ప్రతి మానవునిలో, అవిశ్వాసులలో కూడా దేవుడు ధర్మశాస్త్రమును గూర్చిన మౌలిక జ్ఞానమును ఉంచుతాడు. సాధారణ ప్రత్యక్షతను మనము ఎదుర్కొనిన ఎదుర్కొనకపోయినా, కొన్ని విషయములు తప్పులు మరియు ఒప్పులు అని మనకు స్వభావసిద్ధముగా తెలుసు, మరియు మన మనస్సాక్షులు ఈ వాస్తవమునకు సాక్ష్యమిస్తాయి.

ఇంతేగాక, పరిశుద్ధాత్మ అనేకసార్లు "అంతర్గత నడిపింపు"ను కూడా అనుగ్రహిస్తాడు. అభిజ్ఞా సంబంధమైన వెలిగింపుకు భిన్నముగా, అంతర్గత నడిపింపు మరింత భావనాత్మకమైనది మరియు సహజజ్ఞాన సంబంధమైనది. దేవుని గుణమును గూర్చిన సత్యమును బయలుపరచుటకు పరిశుద్ధాత్మ వ్యక్తులలో పని చేయు అత్యంత సాధారణమైన మార్గములలో ఇది ఒకటైయున్నది. మన వ్యక్తిగత మనస్సాక్షులలో, మరియు ఒక పనిని చేయుటకు దేవుడు మనకు చాలాసార్లు అనుగ్రహించు వర్ణనాతీతమైన భావనలలో కూడా ఈ అంతర్గత నడిపింపు కనిపిస్తుంది. ఫిలిప్పీ. 2:13లో ఇలా వ్రాస్తూ పౌలు ఈ అంతర్గత నడిపింపును గూర్చి మాట్లాడాడు:

> మీరు ఇచ్ఛయించుటకును కార్యసిద్ధి కలుగజేసికొనుటకును, తన దయాసంకల్పము నెరవేరుటకై మీలో కార్యసిద్ధి కలుగజేయువాడు దేవుడే (ఫిలిప్పీ. 2:13).

ఇక్కడ పౌలు మనకు తెలిసినదానిని గూర్చి లేక నమ్మినదానిని గూర్చి మాట్లాడుటలేదుగాని, మన క్రియలను పురికొల్పు విషయములో మనము ఆశించు లేక కోరు విషయములను గూర్చి మాట్లాడుతున్నాడు అని గమనించండి. ఇది కూడా ఒక ప్రత్యక్షత రకమైయున్నది, ఎందుకంటే ఇది దేవుని గుణమును గూర్చిన ఆలోచనలను మరియు సహజజ్ఞానములను మనకు తెలియజేస్తుంది. అన్ని రకముల అస్తిత్వ ప్రత్యక్షతల వలెనే, ఇది దేవుని గుణమును బయలుపరుస్తుంది కాబట్టి, ఇది మనమంతా పాటించవలసిన మరియు మనమంతా అనుగుణ్యము కలిగియుండవలసిన అందరికీ వర్తింపజేయు ప్రామాణికత అయ్యున్నది.

మనము దేవుని ప్రత్యక్షత యొక్క మూడు విభాగములను చూసియున్నాము, మరియు దేవుని ప్రత్యక్షత అంతా దేవుని గుణమును బయలుపరచు ప్రమాణములను మనకు ఏ విధంగా అనుగ్రహిస్తాయో కూడా మనము చూశాము. అయితే, ప్రస్తుతానికి, బయలుపరచబడిన ప్రమాణములలోని ఈ మూడు విభాగముల యొక్క ఐక్యతను మనము విశదీకరిద్దాము.

## ఐక్యత

సాధారణ, విశేష, మరియు అస్తిత్వ ప్రత్యక్షత అన్ని కూడా దగ్గర సంబంధము కలిగినవైయున్నాయి. ఇవన్నీ ఒకే దేవుని బయలుపరుస్తాయి కాబట్టి అన్ని ఒకే ప్రామాణికతను బయలుపరుస్తాయి, మరియు అన్ని అందరికీ వర్తింపజేయబడునవిగాను అధికారికముగాను ఉన్నాయి. అయితే మనము బైబిలు

నిర్ణయములను తీసుకొనుటకు ప్రయత్నించుచుండగా మనందరికీ దీని అర్థము ఏమైయున్నది? మీకు జ్ఞాపకమున్నట్లయితే, బైబిలు నిర్ణయములను తీసుకొనుటకు మనము అనుసరించు మాదిరి ఏమనగా: "నైతిక తీర్పులలో ఒక వ్యక్తి ఒక పరిస్థితికి దేవుని వాక్యమును అనువర్తించుట భాగమైయున్నది." ఈ మాదిరి వెలుగులో, దేవుని సాధారణ, విశేష, మరియు అస్తిత్వ ప్రత్యక్షతల యొక్క ఐక్యత, మన నైతిక వివేచనలన్నిటిని మనకు అందుబాటులో ఉన్న ప్రత్యక్షత అంతటి యొక్క వెలుగులో మనము చేయాలని సూచిస్తుంది. అవును, క్రైస్తవ నీతిశాస్త్రమును గూర్చి మనకు బోధించుటకు లేఖనము సంపూర్ణముగా సరిపోతుంది. సాధారణ మరియు అస్తిత్వ ప్రత్యక్షత దేవుని గుణమును గూర్చి లేఖనములో లేని క్రొత్త సమాచారమును మనకు అందించదు. అయితే లేఖనమును మనము దేవుని ప్రత్యక్షతలోని మిగిలిన భాగములతో పోల్చినప్పుడు లేఖనము బోధించు విషయములను మనము మరింత స్పష్టముగా అర్థము చేసుకోగలుగుతాము. వాస్తవానికి, పుస్తకములు మరియు భాష యొక్క సాధారణ ప్రత్యక్షతలేకుండా, మనము లేఖనము యొక్క విశేష ప్రత్యక్షతను పొందుకోలేము. మరియు అవును, పరిశుద్ధాత్మ యొక్క వెలిగింపు, అస్తిత్వ ప్రత్యక్షత, లేఖన సందేశమును అర్థము చేసుకొనుటకు చాలా కీలకమైనవైయున్నవి. కాబట్టి, దేవుని ప్రత్యక్షతలోని రకములన్నిటిని ఉపయోగించుట మన జీవితమునకు లేఖనమును అనువర్తించుకొనుచుండగా మనకు గొప్ప మెళకువను అనుగ్రహిస్తాయి.

## ముగింపు

ఈ పాఠములో, క్రైస్తవ నీతిశాస్త్రములోని నిర్ణాయక దృష్టికోణములో ఉన్న రెండు విషయములను మనము విశదీకరించాము. సమస్త నైతిక ప్రవర్తనకు స్వయంగా దేవుడే ఉన్నతమైన ప్రామాణికత అయియున్నాడని మరియు ఆయన గుణము ఆయనను అనుకరించుటకు మానవులందరినీ బద్ధులనుగా చేస్తుంది అని మనము చూశాము. అలాగే దేవుని వాక్యము లేక ప్రత్యక్షత లేకుండా దేవుని తెలుసుకొనుట సాధ్యము కాదు కాబట్టి మనము ఆయన ప్రత్యక్షతను అన్ని రూపములలో మన బయలుపరచబడిన లేక అభ్యాసిక ప్రామాణికతగా స్వీకరించాలని కూడా చూశాము.

క్రైస్తవ నీతిశాస్త్రమును గూర్చిన మన ఆలోచనలను మనము అభివృద్ధి చేసుకొనుచుండగా, ప్రకృతి మరియు చరిత్ర, లేఖనము, మరియు మానవులలో బయలుపరచబడిన విధముగా మనము ఎల్లప్పుడూ దేవుని గుణము ద్వారా నడిపించబడాలి. ఈ ఆలోచనలను మనము మన అనుదిన జీవితములకు అనువర్తించుకొనుచుండగా, దేవుని సంతోషపరచు మరియు ఆయన ప్రజలకు ఆశీర్వాదములను చేకూర్చు నైతిక నిర్ణయాలను తీసుకొనుటకు సంపూర్ణముగా సిద్ధపడినవారమైయుంటాము.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.